ప్రజా కలం Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275



ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



బుధవారం | 03-06- 2026 | సంపుటి: 17, సంచిక: 61, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆


## రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ

# సహించదు





### తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలి

**నా తెలంగాణ కోటి రతనాలవీణ**

**మాది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం**

**సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం**

**దేశంలో ఎక్కడ లేని పథకాలు తెలంగాణలోనే**

**ప్రభుత్వం అంటే.. నలుగురి చేతితో ఉండే పెత్తనం కాదు**

**తెలంగాణ విజన్-2047లక్ష్యం దిశగా వెళ్తున్నాం**

హైదరాబాద్, జూన్ 2 (ప్రజాకలం) : తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రం పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సమాజం నిరంకుశత్వాన్ని, ఆధిపత్యాన్ని సహించదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసినందుకు ఆయన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు, కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీకి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కవి కాళోజీ ఆదర్శాలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి రాష్ట్ర సంక్షేమం కోసం కృషి చేస్తోందని, గత 30 నెలల కాలంలో ప్రజల ఆకాంక్షలను విజయవంతంగా నెరవేర్చిందని సూచించారు.

తరువాయి 2వ పేజీలో...

## భూ ఉద్యమానికి

# సిద్ధం కండి

### మా డిమాండ్లు నెరవేర్చకపోతే ఉప్పల్ భగాయత్‌లో భూ ఉద్యమం చేస్తా

### తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్, జూన్ 2 (ప్రజాకలం) : హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆగస్టు 6వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నాటికి ఈ విగ్రహం ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఆవిర్భావానికి 12 ఏళ్లు పూర్తైనా జయశంకర్ విగ్రహం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జయశంకర్ విగ్రహాన్ని.. రేవంత్‌రెడ్డి సర్కార్ ఏర్పాటు చేయకపోతే.. తమకు ఈ విగ్రహం అనుమతి ఇవ్వాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఉద్యమకారులకు తగిన గౌరవం ఇవ్వాలి..**తెలంగాణ ఉద్యమ వీరులకును కవిత స్మరించుకున్నారు. బంజారాహిల్స్ టీఆర్‌ఎస్ కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. ఉద్యమకారులకు తగిన గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యమ నాయకుల సేవలను ఈ ప్రభుత్వం స్మరించుకోవాలని సూచించారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన నేతలకు గౌరవం ఇవ్వాలని కోరారు.

**అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలి..**

అమరవీరుల కుటుంబాలకు జులై 2వ తేదీలోగా న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లు నెరవేర్చకపోతే ఉప్పల్ భగాయత్‌లో భూ ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోతే వంటా-వార్పు కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ వారసత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. అమరవీరుల త్యాగాలను మరవొద్దని ఈ ప్రభుత్వానికి సూచించారు. ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగాలని కవిత పేర్కొన్నారు.

# తెలంగాణలో పోటీ చేస్తాం

### "తెలంగాణ ఎవరి జాగీరు కాదు" : తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన జనసేనాని

### బెదిరింపులు, దాడుల హెచ్చరికలకు తాను భయపడనని స్పష్టం

### తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాదు, విభజన తీరుకే వ్యతిరేకమని మరోసారి వివరణ

### గద్దర్‌తో తన ఆత్మీయ బంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగ వ్యాఖ్యలు



హైదరాబాద్, జూన్ 2 (ప్రజాకలం) : తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ కల్యాణ్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి కోట్ల రూపాయిలు విరాళంగా ఇచ్చామన్నారు పవన్ కల్యాణ్. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదన్నారు. భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే మొట్టమొదట

తరువాయి 2వ పేజీలో...

# త్యాగాల ఫలితమే తెలంగాణ



### అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు

### తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి అడ్లూరి

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి

### తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు సన్మానం

కరీంనగర్, జూన్ 2 (ప్రజాకలం) : అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో మంత్రి అడ్లూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో త్యాగాలు, ఆకాంక్షలు, ఆత్మగౌరవ పోరాటాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం నేడు 12 సంవత్సరాల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. వారి త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా, ప్రజల ఆకాంక్షలే నేటి తెలంగాణ అభ్యుదయానికి పునాదిని మంత్రి అడ్లూరి అన్నారు. 2014 జూన్ 2న తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం సాకారమై నేడు అభివృద్ధి, సంక్షేమం, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవానికి ప్రతీకగా దేశంలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు, ప్రతి తెలంగాణ బిడ్డకు ఈ సందర్భంగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పరిపాలన, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధితో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

### కేసీఆర్ హయాంలో నిరంకుశ వైఖరితో వ్యవహరించారు

ఎమ్మెల్సీ, టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం

2

## కలం కౌంటర్



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మరియు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్



జగిత్యాల ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం) జగిత్యాల కలెక్టరేట్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మరియు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ జిల్లా ప్రగతి సందేశం అందించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో వైభవంగా జరుపుకుంటున్న జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలో, ప్రపంచ స్థాయిలోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న

తరువాయి 2వ పేజీలో...

# సంక్షేమానికి పెద్దపీట



### - ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

### - ఇందిరమ్మ బీమాతో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

### - 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

### - ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి,జూన్ 02 (ప్రజాకలం జిల్లాప్రతినిధి) సంక్షేమం,అభివృద్ధి,సామాజిక న్యాయమే లక్ష్యంగా తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నామని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 200 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు,2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జూన్ 2 నుంచి అమలు చేస్తున్నామని ప్రకటించారు. జిల్లా ప్రగతిని వివరిస్తూ మహాలక్ష్మి పథకం కింద 1.18 లక్షల మందికి రూ.500 కే గ్యాస్ సిలిండర్లు అందించగా, ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు రూ. 193.35 కోట్లు ఆదా చేసుకున్నారన్నారు. గృహజ్యోతి కింద 1.39 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకం తొలి విడతలో 6,451 ఇళ్లకు రూ.126 కోట్లు జమ చేశామని,అభయహస్తం కింద కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. అలాగే చేయూత పింఛన్ల కింద 93,659 మందికి రూ.252.22 కోట్లు అందించామన్నారు.వ్యవసాయ రంగానికి సంబంధించి 1.54 లక్షల మంది రైతులకు రూ.114.04 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని,యాసంగిలో రూ.767.09 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశామని స్పష్టం చేశారు.మహిళా శక్తి మిషన్ ద్వారా రూ. 454.66 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు అందించినట్లు పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

# రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సహించదు

మొదటి పేజీ తరువాయి...

ఉద్యోగ కల్పన అంశాన్ని ప్రస్తావిస్తూ, ఎటువంటి న్యాయపరమైన వివాదాలకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా 67,000కు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఇంజనీరింగ్, PCB, అటవీ, పట్టణ ప్రణాళిక, విద్యా వంటి విభాగాలలో TGPSC ద్వారా త్వరలోనే మరిన్ని ఉద్యోగ ప్రకటనలు విడుదల కానున్నాయని ఆయన పేర్కొన్నారు. 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతుల ప్రారంభం, ఈ ఏడాది అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అల్పాహార సదుపాయం కల్పన, అలాగే జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించే ప్రణాళికలతో సహా, విద్యారంగంలోని కీలక కార్యక్రమాలను రేవంత్ రెడ్డి వివరించారు. గృహనిర్మాణ రంగానికి సంబంధించి, పేదలను అద్దె గృహాల భారం నుండి విముక్తులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత 13 నెలల కాలంలో 1.25 లక్షలకు పైగా 'ఇందిరమ్మ' ఇళ్లు నిర్మించబడ్డాయని, ఈ పథకం కోసం రూ.22,000 కోట్లు కేటాయించబడ్డాయని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదనంగా మరో 3.5 లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. పేదలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని సీఎం పేర్కొన్నారు. ప్రైవేట్ రంగంలోని కార్మికులకు వేతనాలు సవరణ చేశామన్న రేవంత్ రెడ్డి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రభుత్వం లక్ష్యాలు చేరుకుంటుందన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని సంక్షిప్తంగా ముగించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసులు, అధికారులు అందుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు విశిష్ట సేవా పతకాలు ప్రదానం చేశారు.

# తెలంగాణలో పోటీ చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

గొంతులేపేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ఏం చేసినా ఓట్ల కోసం కాదు.. తనకు తెలంగాణపై ప్రేమ, మమకారం ఉన్నాయన్నారు. గుంటూరులో టీఆర్ఎస్ కార్యాలయం పెడితే స్వాగతించామని ఏపీ డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. ఇక్కడ ఏమైనా చేస్తే తాను సీఎం అయిపోతానా? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణను తానెప్పుడు అవమానించాను? అని ఆయన స్థానిక నేతలను ప్రశ్నించారు. తన పీక కోసినా కూడా భయపడేది లేదన్నారు. తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని తెలిపారు. తనను ఎన్ని తిట్టినా పట్టించుకోనన్నారు. తెలంగాణలో ఉపాధి లేకపోతే తాను కారణమా? అని రాజకీయ పార్టీల నాయకులను ఆయన సూటిగా నిలదీశారు. మద్రాస్‌లో ఉన్న చిత్రపరిశ్రమ ఇక్కడికి ఎలా వచ్చిందన్నారు. ఆంధ్రా వాళ్లను తిడుతుంటే వాళ్లు ఇక్కడెలా ఉంటారన్నారు. ఇంకెంతకాలం ఆంధ్రావాళ్లను తిడుతూ కాలక్షేపం చేస్తారంటూ తెలంగాణలోని నాయకులకు ఆయన సూటిగా ప్రశ్నించారు. సడెన్‌గా ఇక్కడికి రావొద్దంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఏపీ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తనకు గౌరవం ఉందన్నారు. తాను చెరువును కబ్జా చేశానని కొందరు అంటున్నారని.. అలా చేస్తే తనను ఇక్కడ ఉండనిస్తారా? అని ఆయన సూటిగా నిలదీశారు. తన ఫామ్‌హౌస్ కబ్జా అని తేలిస్తే.. దానిని రాష్ట్ర ప్రభుత్వానికే రాసిస్తానన్నారు. గద్దర్‌తో తనకు చాలా సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందే తనకు గద్దర్ తెలుసునన్నారు. గద్దర్ ఒంట్లో బుల్లెట్లు దిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని రాజకీయ పార్టీల నేతలను పవన్ కల్యాణ్ సూటిగా ప్రశ్నించారు. గద్దర్ తమ పార్టీ కార్యాలయానికి వచ్చేవారని గుర్తు చేశారు. గద్దర్ బతికున్నప్పుడు మీరంతా ఎక్కడున్నారు? అంటూ తనను ప్రశ్నిస్తున్న నేతలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చురకలంటించారు.

**తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఉత్తేజం పొందాం**

తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఉత్తేజం పొందామని జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతమైనదన్నారు. తెలంగాణపై తనకు కొత్తగా వచ్చిన ప్రేమ కాదని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. 13వ ఏట అడుగుపెడుతున్న తెలంగాణకు శుభాకాంక్షలు తెలిపారు. లక్ష మందికిపైగా జనసేన నాయకులు, సైనికులు ఉన్న.. తెలంగాణలో కేడర్ తరఫున ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణలో జనసేన పార్టీ పుట్టిందని గుర్తు చేశారు. ఇక్కడి నాయకులంతా 2007-08 నుంచి.. అప్పటి యువరాజ్యంలో సభ్యులని వివరించారు.

తెలంగాణ నలుమూలలా పెరిగిన వాడిని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తెలంగాణ బాగుండాలనే ఎప్పుడూ కోరుకున్నానని తెలిపారు. తన సినిమాల్లో తెలంగాణ స్ఫూర్తి కనిపిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ తాండాల్లో గడిపిన వాడిని.. ఆ తాండాల్లో దాహార్తి తీర్చిన వాడినని ఏపీ డిప్యూటీ సీఎం వివరించారు.

తెలంగాణ విభజన తీరుకు తాము వ్యతిరేక మన్నారు. పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్ర విభజించిన తీరును ప్రశ్నించామని చెప్పారు. తనకు వారాహి యాత్రకు అనుమతి ఇచ్చింది తెలంగాణ అని వ్యాఖ్యానించారు. వైసీపీ తనను ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టనివ్వనంటే ఈ ప్రాంతం ఆదరించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే తాను అధికారం కోరుకోలేదన్నారు. అలాంటిది తెలంగాణలో ఎందుకు కోరుకుంటానని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు, నాయకులకు ఆంధ్రప్రదేశ్‌పై విద్వేషం లేదన్నారు. విద్వేషం చూపించి ఉంటే ఆ రాష్ట్ర ప్రజలు ఇక్కడ తిరిగేవారు కాదని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో తనకేం పని కొందరు ప్రశ్నిస్తున్నారన్నారు. మీరు ఎవరు తనను బెదిరించడానికి అని ప్రశ్నించారు. తెలంగాణ మీ అయ్య జాగీరా అని వారిని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ నిలదీశారు. తనపై దాడులు చేస్తామంటున్నారన్నారు. తనకు తెలంగాణలో కంటే ఏపీలోనే బెదిరింపులు అధికంగా ఉన్నాయని చెప్పారు. 2019 తాను ఓడిపోయినప్పుడు.. తెలంగాణ వాసులే.. ఇక్కడ ఆ పరిస్థితి రాదన్నారని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. మీ ఇష్టానికి మాట్లాడితే మేం భయపడాలా? అని ప్రశ్నించారు. తెలంగాణలో జనసేన ఎదగాలని ఎంతగానో ఎదురుచూస్తున్నారని తెలిపారు. మీరు ఎన్ని తిట్లు తిట్టినా.. తన గుండెలో తెలంగాణ ఉంటుందని స్పష్టం చేశారు. వైసీపీ గూండాల బెదిరింపుల ముందు ఈ బెదిరింపులు ఓ లెక్కా? అని అన్నారు. ఓ విశ్లేషకుడు ఇక్కడ తన గురించి తప్పుగా మాట్లాడారని తెలిపారు.

ఆ విశ్లేషకుడి వల్లే ఈ గొడవ మొదలైందన్నారు. ఆ వ్యాఖ్యలపైనే జనసేన సైనికులు స్పందించారని వివరించారు. కొన్ని చోట్ల కేసులు పెట్టారు.. అందులో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. పార్టీ స్థాపించి 13 ఏళ్లు గడుస్తున్నా ఇంకా మేం నోరు మూసుకుని కూర్చోవాలా? అంటూ అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో మార్పు తప్ప మేం అధికారం కోరుకోవడం లేదని పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల తెలుగువారు ఉన్నారని గుర్తు చేశారు. వాళ్లను అక్కడి నుంచి వెళ్లిపోమనడం కరెక్టేనా? అని ప్రశ్నించారు.

# సంక్షేమానికి పెద్దపీట

మొదటి పేజీ తరువాయి...

విద్యా,వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తూ విద్యార్థులకు నూతనంగా అల్పాహార పథకం ప్రారంభించామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రూ.17 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని చెప్పారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 14,983 మందికి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించామని, రూ.51 కోట్లతో జిల్లా ఆసుపత్రి, రూ.26 కోట్లతో నర్సింగ్ కళాశాల పనులు వేగంగా సాగుతున్నాయని వివరించారు.మౌలిక వసతుల విభాగంలో రూ.921.93 కోట్లతో 102 కిలోమీటర్ల మేర రోడ్ల విస్తరణ పనులు చేపట్టామని,పెద్దపల్లి-కాల్వ శ్రీరాంపూర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు 75 శాతం పూర్తయ్యాయని తెలిపారు.నందిమేడారం గ్రామాన్ని రూ.51.28 కోట్లతో మోడల్ సోలార్ గ్రామంగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,మేయర్ మహంకాళి స్వామి,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, డీసీపీ రాంరెడ్డి,డిఆర్ఓ రాజేశ్వరి,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,రామగుండం మేయర్ మహంకాళి స్వామి,పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య,ఆర్డీఓ బి.గంగయ్య,కలెక్టరేట్ ఏఓ ప్రకాష్,జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి...

సంకల్పం మాది. ఈ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047,ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన అడుగుజాడల్లోనే నడుస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తున్నాం. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి సాధించడానికి, ప్రజలను భాగస్వాములుగా చేస్తూ ముందుకు సాగడానికి అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు ప్రధాన ప్రాంతాలుగా గుర్తించామన్నారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింతగా చేరువ చేయాలనే సంకల్పంతో మార్చి 06,2026 నుంచి జూన్ 12, 2026 వరకు చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జగిత్యాల జిల్లాలో విజయవంతంగా జరుగుతోందన్నారు.రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల బ్యాంకు ఋణాలను వడ్డీ లేకుండా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని, జిల్లాలో ఇప్పటి వరకు 783 కోట్ల 70 లక్షల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగింది. వడ్డీ మాఫీ కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి 793 కోట్ల 74 లక్షల వడ్డీ మాఫీ నిధులను అందించడం జరిగింది. స్త్రీ నిధి సంస్థ ద్వారా మహిళలకు ఈ ఆర్థిక సంవత్సరంలో 80 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది, స్వశక్తి సంఘాల సభ్యులతో బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ అద్దె ఒప్పందం, కోరుట్లలో పెట్రోల్ బంక్, సారంగాపూర్ మండలంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదన్నారు. 2025-26 యాసంగి కాలానికి 141 కొనుగోళ్లు కేంద్రాల్లో 15 వేల 302 రైతుల నుండి వడ్లు కొనుగోలు చేసి 292 కోట్లు, రైతుల ఖాతాలో నేరుగా జమ చేశాం. ఒక లక్షా 18 వేల 448 యూనిఫాం లను కుట్టించే విధంగా ప్రణాళికలు చేయడం జరిగింది. 5 కోట్ల రూపాయల నిధులతో జిల్లా సమాఖ్య భవనం ఏర్పాటు చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు.జిల్లాలో ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని 7 కోట్ల 69 లక్షల మంది మహిళలు వినియోగించుకున్నారు. 318 కోట్ల 99 లక్షల రూపాయల లబ్ధి పొందారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటి వరకు 1 లక్ష 98 వేల 417 గ్యాస్ సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేయడం జరిగింది. దీనికి 23 కోట్ల 74లక్షల రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందన్నారు.

200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేస్తోందని, జిల్లాలో 2 లక్షల 10 వేల 376 సర్వీసులకు గాను 167 కోట్ల 11 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి, సర్వతోముఖాభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం, సూచనలు అందిస్తున్న పార్లమెంటు సభ్యులకు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా ఉన్నతాధికారులకు, పోలీస్ సిబ్బందికి, న్యాయాధికారులకు, ఉద్యోగులకు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేశ్, ఆర్డీవో లు, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల ఫలితమే తెలంగాణ

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణను ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్-2047' దిశానిర్దేశక పత్రాన్ని ఆవిష్కరించిందని, ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షిస్తూ, ఉపాధి అవకాశాలను విస్తరిస్తూ, సంపద సృష్టించి ఆ సంపదను ప్రజల సంక్షేమానికి వినియోగించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. తెలంగాణ నేడు దేశానికే కాదు, ప్రపంచానికి సైతం అభివృద్ధి నమూనాగా నిలుస్తుండటం మనందరికీ గర్వకారణమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేళ, మన జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని ఈసందర్భంగా మంత్రి వివరించారు.

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక: ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' పేరుతో 99 రోజుల కార్యాచరణను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నది. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువత-క్రీడలు, పర్యావరణ పరిరక్షణ వంటి కీలకమైన పది అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాలు, పౌర సమాజ సంస్థల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రజల సమస్యలకు పరిష్కారం, ప్రభుత్వ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరడం, అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. మన జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయగలిగామని మంత్రి తెలిపారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని 3 వేల 506 ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల పరిష్కార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 2 వేల 913 పెండింగ్ ఫైళ్లను అధికారులు పరిష్కరించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించాం. ఈ మేళాకు హాజరైన 78 కంపెనీలు 292 మందికి ఉద్యోగాలు ఇచ్చాయి.

మహాలక్ష్మి పథకం: మహిళల ఆర్థిక సాధికారతకు, వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పటి నుండి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకుంటున్నారు. తద్వారా 7 కోట్ల 39 లక్షల ఉచిత ప్రయాణాలకు గాను, వారికి 334 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది. కరీంనగర్ జిల్లాలో ఒక లక్ష 58 వేల మంది లబ్ధిదారులకు 9 లక్షల 23 వేల 700 సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేయడం జరిగింది. అందుకు రాష్ట్ర ప్రభుత్వం 29 కోట్ల 78 లక్షల రూపాయలను ప్రభుత్వం చెల్లించింది.

గృహజ్యోతి పథకం: ఈ పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లులు జారీ చేస్తున్నాం. మార్చి 2024 నుండి ఇప్పటివరకు ఒక లక్ష 73 వేల 627 మంది వినియోగదారులు 153 కోట్ల రూపాయల లబ్ధిని పొందారు.

రైతు భరోసా: రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. జిల్లాలో రైతుభరోసా పథకం ద్వారా ఒక లక్ష 93 వేల 544 మంది రైతులకు గత యాసంగి సీజన్ లో 143 కోట్ల 35 లక్షల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది.

రైతు బీమా పథకం : జిల్లాలో వివిధ కారణాలతో చనిపోయిన 267 మంది రైతు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున రూ. 13 కోట్ల 35 లక్షల రూపాయల పరిహారాన్ని అందించి రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలబడింది.

ఇందిరమ్మ ఇండ్లు : పేద, మధ్య తరగతి ప్రజల స్వంత ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి, జిల్లాలో 10 వేల 114 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. 7 వేలా 76 ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని మంత్రి తెలిపారు. 2 వేల 81 మంది లబ్ధిదారులు గృహప్రవేశం పూర్తి చేసుకుని స్వంత ఇండ్లలో నివసిస్తున్నారు.

ధాన్యం సేకరణ: జిల్లాలో ఈ రబీ సీజన్లో 319 కొనుగోలు కేంద్రాల ద్వారా 2 లక్షల 90 వేల 885 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 5 వందల 54 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమచేయడం జరిగింది. అదేవిధంగా 23 వేల 710 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేశాం.

సన్న బియ్యం పంపిణీ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 279 మెట్రిక్ టన్నుల సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నాం. మధ్యాహ్న భోజన పథకం కోసం ప్రతినెలా 600 క్వింటాళ్ల సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నాం. జిల్లాలో ఇప్పటివరకు 45 వేల 920 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది. 96 వేల 775 మంది కుటుంబ సభ్యులను కొత్తగా రేషన్ కార్డుల్లో చేర్చాం. మొత్తంగా జిల్లాలో 3 లక్షల 20వేల 320 కుటుంబాలకు, ప్రతి నెల 6 వేల 21 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ జరుగుతోందని మంత్రి తెలిపారు.

ఇతర అభివృద్ధి ఆయన మాటల్లోనే...పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 980 స్వయం సహాయక సంఘాల మహిళలకు 147 కోట్ల రూపాయలు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 118 సంఘాలకు 17 కోట్ల 70 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మంజూరు చేశాం.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహిళా సంఘాలకు 3 కోట్ల రూపాయల రుణాలు అందజేయడం జరిగింది. ఒక లక్షా 33 వేల 293 మందికి ప్రతినెలా 31 కోట్ల 32 లక్షల చేయూత పింఛన్లను అందిస్తున్నాం. ఇందిరా మహిళాశక్తి కార్యక్రమంలో బాగంగా, మన జిల్లాలో ఒక లక్ష 41వేల మంది మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. మత్స్యశాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు 10 లక్షల విలువైన మొబైల్ ఫిష్ రిటైల్ యూనిట్లను మంజూరు చేయడం జరిగింది.

విద్యాశాఖ: ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో బాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లో విద్యావారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సంక్షేమ హాస్టల్ లు, విద్యా సంస్థలలో కిచెన్ అండ్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించి విద్యార్థులలో పరిశుభ్రత అలవాట్లను పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. ఈ విద్యా సంవత్సరంలో ఎస్.ఎస్.సి లో 13 వేల 137 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 12 వేల 949 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, 98.57 ఉత్తీర్ణత శాతం విద్యార్థులు సాధించారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. విద్యార్థుల పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు ఈ విద్యా సంవత్సరం నుండి 58 ప్రీ ప్రైమరీ స్కూళ్లను జిల్లాలో ప్రారంభిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతో సమ్మర్ క్యాంపుల ద్వారా సుమారు వెయ్యి మందికి సంగీతం, కళలు, క్రీడా రంగాల్లో శిక్షణ ఇప్పించడం జరిగింది.

సంక్షేమగ్ వసతి గృహాలు : ఈ విద్యా సంవత్సరానికి 2 వేల 535 మంది ఎస్సీ విద్యార్థులకు వసతి గృహాల్లో ప్రవేశం కల్పించాం. 2025-26 విద్యా సంవత్సరంలో 29 వేల 240 మంది బీసీ విద్యార్థులకు 74 కోట్ల 43 లక్షల రూపాయల ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా జిల్లాలో ఒక వేయి 836 మందికి, షాదీ ముబారక్ పథకం ద్వారా 458 మంది వివాహాలకు ఒక లక్ష 116 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించాం.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం: ద్వారా జిల్లాలోని 38 నెట్ వర్క్ ఆసుపత్రులలో గత రెండున్నర సంవత్సరాలలో 52 వేల 116 మందికి ఉచితంగా ఆపరేషన్లు జరిగాయి. ఇందుకుగాను 139 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది.

మహిళా శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ: జిల్లాలోని 777 అంగన్ వాడి కేంద్రాల ద్వారా 7 వేల 579 మంది గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణ భోజనం, 46 వేల 69 మంది పిల్లలకు బలవర్ధక ఆహారం అందిస్తున్నాం. మలిదశలో వయోవృద్ధుల మానసిక, శారీరక ఉల్లాసానికి డే కేర్ సెంటర్ ప్రారంభించాం. ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం మైత్రి క్లినిక్ పని చేస్తోంది. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న రేవంత్ రెడ్డికి, జిల్లాను సర్వతోముఖాభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం, సూచనలు అందిస్తున్న గౌరవ మంత్రివర్యులకు, గౌరవ పార్లమెంటు సభ్యులకు, గౌరవ శాసన మండలి సభ్యులకు, గౌరవ శాసన సభ్యులకు, గౌరవ స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా ఉన్నతాధికారులకు, పోలీస్ సిబ్బందికి, న్యాయాధికారులకు, ఉద్యోగులకు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, తెలంగాణ ఉద్యమకారులకు, జర్నలిస్టులకు, జిల్లా ప్రజలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా.. హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తెలంగాణ అమరుల కుటుంబాలను సన్మానించడంతోపాటు వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన మంత్రి పరిశీలించారు.

# పదవీత్యాగాలకే కాదు.. ప్రాణత్యాగానికీ వెనుదీయని నేత కేసీఆర్

## దశాబ్దాల పోరాటం ఫలించిన రోజే జూన్ 2

హైదరాబాద్: తెలంగాణ భవన్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పార్టీ కార్యాలయ ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో పలువురు తెలంగాణ కళాకారులకు సన్మానం చేసి, కేసీఆర్ పై, తెలంగాణపై రూపొందించిన పలు పాటలను కేటీఆర్ ఆవిష్కరించారు.

అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ మీద సినిమా తీయాలని అనుకుంటున్నా అని ప్రముఖ దర్శకుడు అడిగారని కేటీఆర్ వెల్లడించారు. కాళేశ్వరం నిర్మాణం పూర్తయ్యాక తీద్దామని కేసీఆర్ అన్నారు. జూన్ 2వ తేదీ కేసీఆర్ జీవితచరిత్రలో అతిపెద్దదని కేటీఆర్ వెల్లడించారు. దశాబ్దాల పోరాటం ఫలించిన రోజే జూన్ 2 అన్నారు. తెలంగాణ కోసం ఎత్తిన జెండా దింపేది లేదని కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. పోరాటం మధ్యలో ఆపితే.. రాళ్లతో కొట్టాలని కేసీఆర్ ధైర్యంగా చెప్పారని పేర్కొన్నారు. పదవీత్యాగాలకే కాదు.. ప్రాణత్యాగానికీ వెనుదీయని నేత కేసీఆర్ అన్నారు. 14 ఏళ్లు పోరాడి రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ చేతిలో ప్రజలు బాధ్యతలు పెట్టారన్నారు. పోరాట నాయకుడే పాలకుడైతే బాగుంటుందని ప్రజలు భావించారని తెలిపారు.

### కేసీఆర్ హయాంలో నిరంకుశ వైఖరితో

# వ్యవహరించారు

## ఎమ్మెల్సీ, టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం

హైదరాబాద్, జూన్ 2 : కేసీఆర్ హయాంలో నిరంకుశ వైఖరితో వ్యవహరించారని ఎమ్మెల్సీ, టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని పేర్కొన్నారు. నిరసన వ్యక్తం చేసుకోవటానికి కూడా ఒకప్పుడు స్వేచ్ఛ లేదని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ఆకాంక్షలకి అడ్డుపడితే తాము సహించమని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సఖ్యత కూడా చాలా ముఖ్యమని వ్యాఖ్యానించారు. మంగళవారం టీజేఎస్ కార్యాలయంలో కోదండరాం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కోదండరాం ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమసమాజ స్థాపన కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ విషయంలో సహకరిస్తే ఆహ్వానిస్తాం, కానీ తూట్లు పొడవాలని చూస్తే ఊరుకోమని అన్నారు. తెలంగాణ అస్తిత్వం, సంస్కృతిని కాపాడుకుందామని.. దీనికి ఆటంకం కలిగించే పని ఎవరు చేసిన సహించమని తెలిపారు. తాము ఎప్పుడు ఏపీ ప్రజలకు వ్యతిరేకం కాదని అన్నారు. తెలంగాణపై ఆంధ్ర పాలకుల పెత్తనాన్ని తాము వ్యతిరేకించామని చెప్పుకొచ్చారు. ఇప్పుడు చిన్న చిన్న విషయాల్లో ఏపీ నేతలు తల దూరుస్తున్నారని అన్నారు. అప్పటి పాలకులతో



కొట్లాడి రాష్ట్రం తెచ్చుకున్నామని కోదండరాం ప్రస్తావించారు. 60 ఏళ్ల నిరీక్షణ తెలంగాణ రాష్ట్రమని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ, సుష్మాస్వరాజ్ తెలంగాణ కోసం చాలా కృషి చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల పాత్ర ఎంత ఉందో, అభివృద్ధిలో కూడా ప్రజలు సూచనలు ఇవ్వాలని కోరారు. రాజకీయ విశ్లేషకుడు నాగేశ్వరరావు వ్యాఖ్యలు తప్పు కావొచ్చని.. కానీ ఆయనకి ఉన్న సమాచారంతో ఆయన మాట్లాడి ఉండవచ్చని అన్నారు. ఆయనకు సమాధానం చెప్పటానికి ఓ అవకాశం ఇవ్వాలని చెప్పారు. కానీ దాన్ని అడ్డుపెట్టుకొని భావ ప్రకటన స్వేచ్ఛకు ఆంధ్ర నాయకులు అడ్డుపడుతున్నారని.. ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు సహించరని కోదండరాం పేర్కొన్నారు.

# అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేనివి

**- తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ**

**- జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల్ ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం) అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేనివని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ అధికారులతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులు, విద్యార్థులు, అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పాలన అందించడంలో సమిష్టిగా పనిచేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి పురుషోత్తం రెడ్డి, ఏవో శశి కళ,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సీఐలు, ఎస్సైలు, మినిస్టీరియల్ సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.





## రుద్రంగిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు



రుద్రంగి, జూన్ 02, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో అలాగే బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కేకును కట్ చేసి ఆనందోత్సాలతో ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో అరవై ఏండ్ల పాటు తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని చూడలేక అహింసా మార్గాన ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపించి, చావునోట్లో తలపెట్టి మరీ కేసీఆర్ తెలంగాణను సాధించారని తెలిపారు. డిసెంబర్ 9 న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష లేకుంటే నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవమే లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ మరియు సోనియా గాంధీ చేసిన త్యాగాలను గుర్తుంచుకోవాలని, ఎందరో మహానుభావుల సుదీర్ఘ పోరాటాలు, ఉద్యమ స్పూర్తి, అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మరియు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల్ ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి. సత్య ప్రసాద్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పోలీసుల గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, జెడ్పి సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి, డిప్యూటీ సి ఈ వో పి. నరేశ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మైలారపు లింబాద్రి జాతీయ పతాక ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మున్సిపల్ కౌన్సిలర్స్, కో-ఆప్షన్ మెంబర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**- ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్**

మెట్ పల్లి;(కోరుట్ల) ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం) తెలంగాణ ఉద్యమంలో ఎందరో అమరవీరులయ్యారని, వారి త్యాగాల ఫలితమే తెలంగాణ ఏర్పాటు అయ్యిందని మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటి మెట్పల్లి కార్యాలయపు ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవశీ సందర్బంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, వ్యాపారస్తులు రైతులు, హమాలీలు, చాట కార్మికులు, దడువాయిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హజ్ భవన్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



జగిత్యాల ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం) జగిత్యాల పట్టణంలో ఉర్దూ ఘర్ అభివృద్ధి, హజ్ భవన్ నిర్మాణానికి కోటి రూపాయల చొప్పున నిధులు కేటాయించాలని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఒక వినతిపత్రంలో కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ మినిస్టర్ మహమ్మద్ అజారుద్దీన్ ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పట్టణంలోని మెడికల్ కళాశాల వసతి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జగిత్యాల నియోజకవర్గానికి మైనార్టీ లోన్స్ యూనిట్లు,మైనార్టీ లకు కుట్టు మిషన్ యూనిట్ల సంఖ్యను పెంచాలని, ఉర్దూ మీడియం బోధనకు టీచర్ల కొరత లేకుండా ఉర్దూ టీచర్ల నియామకం చేపట్టాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. వెంట డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,కౌన్సిలర్ బోయినపల్లి ప్రశాంత్ రావు తదితరులు ఉన్నారు.

## పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- జిల్లావ్యాప్తంగా 2,720 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం**

**- వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రుద్రంగి, జూన్ 02, (ప్రజాకలం ప్రతినిధి) రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న సామూహిక ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు జరిగాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి లో ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భముగా విప్ మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,720 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం అయ్యాయని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యాయని, రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య నాయకులు, గడ్డం శ్రీనివాస్, తర్రె లింగం, పిడుగు లచ్చిరెడ్డి, అక్కెనపెల్లి శ్రీనివాస్, కొమిరె శంకర్, కట్కూరి దాసు, దేశవేని భూమేష్, పుట్కపు మహిపాల్, పల్లి గంగాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు ప్రోత్సాహం

**- విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి పునాది..**

**- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్. కల్వకుంట్ల సంజయ్**

**- బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన 42 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే సన్మానం**



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 2 (ప్రజాకలం) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించి కోరుట్ల నియోజకవర్గ 42 మంది విద్యార్థులకు వెంకట్రావుపేటలోని శ్రీ బాంక్వెట్ హాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.విద్యార్థుల విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించి వారి కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ గారు మాట్లాడుతూ విద్యే జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశం సాధించడం గొప్ప విజయమే కాకుండా భవిష్యత్తు ఉన్నత అవకాశాలకు నాంది. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, పరిపాలనాధికారులు. సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే స్థాయికి ఎదగాలి అని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులు సాంకేతిక విద్యను సద్వినియోగం చేసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.విద్యార్థుల విజయాలతో కోరుట్ల నియోజకవర్గానికి మరింత మంచి పేరు రావాలని ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సహపక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి భవిష్యత్ లక్ష్యాలు, ఉన్నత విద్యాభ్యాసం గురించి తెలుసుకున్నారు.విద్యార్థుల విజయాలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పంచుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, హెచ్ ఎం లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 2 (ప్రజాకలం) : కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, సేవదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ బాపూజీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెట్టి లింగం మాట్లాడుతూ ప్రజా ఉద్యమంలో విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో పాల్గొన్నట్లు తెలిపారు.తెలంగాణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర వీరులను గుర్తించి ఆనాటి అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎడ్మాల లక్ష్మారెడ్డి, ట్రస్ట్ చైర్మన్ కొమ్ముల సంతోశ్ రెడ్డి, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ముకీం, ప్రముఖ విద్యాసంస్థల చైర్మన్ ఇల్లెందుల శ్రీనివాస్, లీగల్ సెల్ కో-కన్వీనర్ అడ్వకేట్ వంగ వేణు, సీనియర్ నాయకులు ఆడెపు రమణ ఎస్సి సెల్ నాయకులు బాపన్నా, బొల్లం నారాయణ గోపినవేని రెడ్డి,కురుమకోట సాయన్న, వడ్డే రాజన్న, సుతారి బాలరాజు,రాంపల్లి కిషన్, నాగరాజు, సాబీర్, నవీన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్కెట్ కమిటి చెర్మెన్ కు పరమార్శ



రుద్రంగి, జూన్ 02, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల మార్కెట్ కమిటి చెర్మెన్ చెలుకల తిరుపతి తల్లి చెలుకల బుచ్చవ్వ గత రెండు రోజుల క్రితం ఆనారోగ్యంతో మరణించగా తిరుపతి కుటుంబ సభ్యులను మంగళవారం ఎంఆర్వో పుష్పలత తోపాటు పలువురు మండల అధికారులు పరమార్శించి సానుభూతి తెలియజేసారు. బుచ్చవ్వ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడం చాలా బాధాకరమని, గుండె నిబ్బరం చేసుకొని ధైర్యంగా ఉండాలని ఏఎంసీ చెర్మెన్ కుటుంబ సభ్యులకు ఎంఆర్వో ధైర్యం కల్పించారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టివేత

కరీంనగర్ ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం)పోలీసులు గ్రామాల్లో పెట్రో లింగ్ నిర్వహిస్తుండగా నగునూర్ గ్రామానికి చెందిన సూర రాజమౌళి, ఒర్సు న ర్సయ్య లు తమ ట్రాక్టర్ నం దు వాగు నుండి ఇసుకను అక్రమంగా తమ ట్రాక్టర్లో క రీంనగర్ వైపుకు తరలిస్తుం డగా నగునూర్ గ్రామం వద్ద కరీంనగర్ రూరల్ పోలీసు లు పట్టుకున్నారు.మరియు సుల్తానాబాద్ మండలం గొ ల్లపల్లి గ్రామానికి చెందిన నాగపూరి అజయ్, ఎలవేణి సంపత్ లు మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండగా మంగ ళవారం కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్షెడ్ వద్ద కరీంనగర్ రూరల్ పోలీసు లు పట్టుకున్నారు.అట్టి ట్రా క్టర్లను సీజ్ చేసి నిందితుల పై కేసు నమోదు చేసి తదు పరి చర్య నిమిత్తం కోర్టుకు పంపించినట్లు సీఐ నిరంజ న్ రెడ్డి తెలిపారు.ఇకనుండి ఎవరైనా అక్రమ ఇసుక రవా ణాకు పాల్పడితే వారిపై క ఠిన చర్యలు తీసుకుంటామ ని, సస్పెక్ట్ షీట్లు తెరుస్తామ ని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరిం చారు.





ప్రజా కలం
బుధవారం, జూన్ 3, 2026

# జెన్ జీ గేమ్ ఛేంజర్ అవుతుందా

సమకాలీన రాజకీయాల మీద.. వర్తమాన అంశాల మీద విశ్లేషణలు ఒక యాంగిల్ లో బాగుంటుంది. మరొక యాంగిల్ లో విమర్శలకు కారణమవుతూ ఉంటుంది. దక్షిణాసియా వ్యాప్తంగా జనరేషన్ జెడ్ ఎదుగుదల రాజకీయాలను పూర్తిగా మారుస్తోంది. సుమారుగా 1990 దశకం చివరి నుండి 2010ల మధ్య జన్మించిన జెన్ జీ, పూర్తిగా స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియా యుగంలో పెరిగిన మొదటి తరం. గత తరాలలాగ కాకుండా, వీరు రాజకీయ పార్టీల పట్ల తక్కువ నమ్మకం కలిగి ఉంటారు. కేవలం సమస్యలను బట్టి వీరి ఆలోచనా దృక్పథం ఉంటుంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఎక్కువగా కనెక్ట్ అయి ఉంటారు. ఇప్పటికే బంగ్లాదేశ్, నేపాల్ వంటి పొరుగు దేశాలలో ప్రభుత్వాలను జెన్ జీ కుదిపేసింది. ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కులైన జనాభాను కలిగిన దేశాలలో భారత్ ఒకటి. ఇక్కడ కూడా జెన్ జీ ఒక ప్రధాన రాజకీయ శక్తిగా మారగలదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తమిళనాడులో నటుడు జోసెఫ్ విజయ్ సాధించిన విజయం ఈ చర్చను మరింత తీవ్రతరం చేసింది. అతని విజయం చాలా మంది సాంప్రదాయ రాజకీయ నాయకులను ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే ఇది పాత ఎన్నికల సూత్రాలను సవాలు చేసింది. విజయ్ సాంప్రదాయ ప్రచారాల కంటే డిజిటల్ ప్రచారం, యువతను ఆకర్షించడంపై ఫోకస్ చేశారు. దశాబ్దాలుగా ఉన్న పార్టీల నుంచి విమర్శలు, వ్యక్తిగత ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నాలు జరిగినప్పటికీ, పెద్ద సంఖ్యలో యువ ఓటర్లు అతనికి మద్దతు తెలిపారని ఎన్నికల అనంతర విశ్లేషణలు తెలుపుతున్నాయి. భారత్‌లో పెరుగుతున్న జెన్ జీ రాజకీయ ప్రభావానికి ఇది నిదర్శనమని చాలా మంది పరిశీలకులు భావించారు. దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులు మారాలని.. కచ్చితంగా విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని సూచించారు. ఒక యాంగిల్ లో ఇది కరెక్ట్. బంగ్లాదేశ్లో.. నేపాల్ ప్రాంతంలో ఉద్యమాలు వచ్చిన విషయం కూడా కరెక్టే. కానీ బంగ్లాదేశ్లో ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రజల కోసం పనిచేస్తుంది.. నేపాల్ లో అక్కడి ప్రధాని ఏ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.. పార్లమెంట్ సమావేశం జరుగుతుంటే మధ్యలో నుంచి వెళ్లిపోయారు.. ఇటువంటి జన్ జెడ్ నాయకత్వం ఏ మేరకు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతోంది..యువతలో ఆవేశం ఉంటుంది కరెక్టే.. కానీ ఆవేశం ఆలోచనను తొక్కిపడేస్తుంది కదా.. తాత్కాలిక ఆగ్రహాలు వేరు.. శాశ్వత ఆలోచనలు వేరు. నరేంద్ర మోడీ యువతతో కనెక్ట్ అవుతున్నారు. అలాగని యువత మాత్రమే నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకోవడం లేదు. ఈ దేశ భవిష్యత్తు యువత మీద ఆధారపడి ఉంది కాబట్టి.. యువత ఆకాంక్షలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం యువతరం ఆవేశంలోనే రాజకీయ పార్టీలు పాలిటిక్స్ చేస్తే.. మిగతా వర్గాల ప్రజలు ఏమైపోవాలి.. వారు ఎక్కడికి వెళ్లాలి..ఏ ప్రభుత్వానికి అయినా సరే ప్రజలను పూర్తిగా సంతృప్తి పరిచే అవకాశం ఉండదు. ఎందుకంటే ప్రజల్లో భిన్న వర్గాలు ఉంటారు . వారి ఆకాంక్షలు వేరే విధంగా ఉంది. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు మాత్రమే చేస్తాయి. ఎందుకంటే అధికారంలో ఉన్న నాయకుల దగ్గర మంత్రదండాలు ఉండవు. ఇక ఈ తరం యువత విషయానికి వస్తే.. వారు సోషల్ మీడియా ద్వారా తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. ప్రతిదీ కూడా క్షణాల్లోనే జరిగిపోవాలని అనుకుంటున్నారు. కానీ ఇక్కడ సీనియర్ జర్నలిస్టులు తెలుసుకోవాల్సిన విషయం ఒకటి ఉంది. ఆ యువత కూడా ఒక్క రోజులోనే యుక్త వయసుకు రాలేదు. అనేక పరిణామాలు.. అనేక దశలను దాటుకుని ఇక్కడ దాకా వచ్చారు. ప్రభుత్వంలో కావచ్చు.. పరిపాలన విధానంలో కావచ్చు లోపాలు ఉంటే ఉండవచ్చు. లోపాలు లేవని చెప్తే అది బూతు అవుతుంది. రాజకీయాలు కూడా పూర్తి వ్యాపారమయం గా మారిపోయాయి.. అందువల్లే ఎవరూ ప్రజలకు సేవ చేయాలని అనుకోవడం లేదు. ప్రజలు మాత్రం డబ్బులు స్వీకరించకుండానే ఓట్లు వేస్తున్నారా.. తమిళనాడు ఎన్నికల్లో కూడా డబ్బులు తీసుకొని ఓట్లు వేశారు. విజయ్ పార్టీ ఎన్నికల్లో డబ్బులు పంచక పోయి ఉండవచ్చు. కానీ అధికారాన్ని దక్కించుకునే క్రమంలో పుష్ప స్టైల్ లో సోఫాలు పంపిణీ చేసిన విషయాన్ని మర్చిపోకూడదు కాక్రోచ్ పార్టీలు మఘ లో పుడతాయి.. పుబలో ముగిసిపోతాయి. ఈ దేశంలో అన్న హజారే కాంగ్రెస్ గవర్నమెంటు అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమం చేశారు. నాడు యువత కూడా ఆయనకు అండగా నిలిచింది. ఆ తర్వాత ఆ ఉద్యమం ఏమైపోయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ముందుగానే చెప్పినట్టు ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు.. ఆలోచనతో తీసుకునే విధానాలు వేరుగా ఉంటాయి. కేవలం యువత ఆవేశాన్ని పరిగణనలోకి తీసుకొని రాజకీయాలు చేయడం అంటే.. కుక్కతోక పట్టుకొని గోదావరిని ఈదినట్టే ఉంటుంది. ప్రపంచంలోనే అతిపెద్ద సంక్షేమ వ్యవస్థలలో భారతదేశం ఒకటి. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా మిలియన్ల మంది ఉచిత రేషన్ ప్రయోజనాలు, వైద్యంలో రాయితీ, స్కాలర్‌షిప్‌లు, రిజర్వేషన్‌లు, ఆర్థిక సహాయాన్ని పొందుతున్నారు. ఇటువంటి విస్తృతమైన సంక్షేమ నిర్మాణాలు పూర్తి రాజకీయ పతనానికి దారితీసే అవకాశాలను తగ్గిస్తాయి. రాజకీయ అధికారం కూడా విస్తృతంగా ఉంటుంది. పార్లమెంటు నుండి గ్రామ పంచాయతీల వరకు క్రమం తప్పకుండా ఎన్నికలు జరుగుతాయి. మిలియన్ల మంది ఎన్నికైన ప్రతినిధులు పాలనలో పాల్గొంటారు. ఈ లోతైన ప్రజాస్వామ్య నిర్మాణం ప్రజలు తమ అసంతృప్తిని పూర్తిగా తిరస్కరించకుండా వ్యక్తం చేయడానికి వారికి అవకాశాలు కల్పిస్తుంది. మరో ప్రధాన వ్యత్యాసం భారత సంస్థల స్థిరత్వం. పలు పొరుగు దేశాలలాగ కాకుండా, భారత సైన్యం పూర్తిగా కేంద్రం నియంత్రణలో ఉంది. న్యాయవ్యవస్థలో జాప్యంపై తరచుగా విమర్శలు వస్తున్నప్పటికీ, చాలా మంది పౌరులు ఇప్పటికీ రాజ్యాంగ సంస్థలు, ఎన్నికలపై నమ్మకాన్ని కలిగి ఉన్నారు. భారతదేశంలో వైవిధ్యం కూడా ఒక కారకంగా పనిచేస్తుంది. దేశవ్యాప్త యువజన ఉద్యమం అంత సులభంగా రాజకీయాలను శాసించలేదు. భారత్ చాలా పెద్ద దేశం. సాంస్కృతికంగా వైవిధ్యమైనది. ప్రాంతీయ భాషలు, గుర్తింపు, స్థానిక రాజకీయ సమస్యలు రాష్ట్రాల వారీగా చాలా భిన్నంగా ఉంటాయి. ఒక రాష్ట్రంలో విజయవంతమైన ఉద్యమం దేశవ్యాప్తంగా వ్యాపించే అవకాశాలు తక్కువే. యువత నిరాశకు గురికావడానికి పలు కారణాలు ఉన్నాయి. వంశపారంపర్య రాజకీయం ఇప్పటికీ ప్రజలలో ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. రాజకీయ అధికారం కొన్ని కుటుంబాలు, స్థిరపడిన గ్రూపుల పరిధిలోనే కేంద్రీకృతమై ఉందని జెన్ జీ భావిస్తున్నారు. మరింత పారదర్శకత, జవాబుదారీతనాన్ని ఆశించే విద్యావంతులైన యువతను అవినీతి కూడా నిరాశపరుస్తూనే ఉంది. పేలవమైన పాలన అధికార పార్టీలకు పదేపదే పరాజయాలను రుచి చూపించింది. అసమర్థులుగా భావించే నాయకులను ఎన్నికల్లో ఓడించేందుకు భారత ఓటర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పడానికి ఫలితాలే నిదర్శనం సాంప్రదాయ పార్టీలు నిరుద్యోగం, అవినీతి, వేగంగా మారుతున్న తరం ఆకాంక్షలను పరిష్కరించడంలో విఫలమైతే.. మొదట వంశపారంపర్య రాజకీయాలకు ముగింపు పలకాలి. అది యువత, ప్రజల ఆగ్రహానికి ముఖ్య కారణం. రాజకీయ నాయకులు, కొంతమంది సంపన్నులకు కొమ్ముకాసే పరిస్థితులు ఇప్పుడు లేవు. జెన్ జీ ఎలాంటి నాయకుడికి జై కొడుతుందో ఊహించడం కష్టం. 1975 లో భారత యువత 75 ఏళ్ల జయప్రకాష్ నారాయణ్‌ను తమ నాయకుడిగా అంగీకరించారు. చాలా మంది రాజకీయ నాయకులు యంగ్‌గా కనిపించడానికి ప్రయత్నిస్తారు. యంగ్‌గా కనిపించే దుస్తులు ధరిస్తారు. కానీ పనితీరును సైతం యువ ఓటర్లు గమనిస్తుంటారు. ఎందుకంటే జెన్ జీ కూడా చాలా తెలివైనవారు !!!

# మలిదశ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 2 (ప్రజాకలం) తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగంగా 2001 నుండి 2014 వరకు ఎందరో విద్యార్థి నాయకులు ఉద్యోగులు నిరుద్యోగులు సబ్బండ వర్గాల ప్రజలు పార్టీలకతీతంగా ఉద్యమకారులు ఎన్నో నిర్బంధాలకు, పోలీసు కేసులు ఎన్నింటినో భరించి తెలంగాణ రాష్ట్రమే ధ్యేయంగా పనిచేసిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని మెట్ పల్లి తెలంగాణ జేఏసీ నాయకులు సౌడాల కమలాకర్, కోరుట్ల నియోజకవర్గ బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ తొగిటి అంజయ్య లు కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత సంవత్సరం మలిదశ ఉద్యమకారులను హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ కు ఆహ్వానించి వారితో వారి సమస్యలు తెలుసుకుని సానుకూలంగా స్పందించి సమస్యలు తెలుసుకున్నారని తెలిపారు. పరిష్కరిస్తారు అని అనుకున్న ఇప్పటికీ ఆ సమస్యలు నెరవేరలేవని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఉద్యమ సమయంలో సకలజనుల సమ్మె వంటావార్పు బందులు సమ్మెలు యూనివర్సిటీ విద్యాసంస్థలు ప్రజలు సబ్బండ వర్గాలు వారి వారి పనులకు దూరంగా ఉండి తెలంగాణ రావాలనే ఆకాంక్షతో ప్రజలంతా మమేకమై పార్టీలకతీతంగా తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చుకున్నారు కానీ తెలంగాణ ఉద్యమకారులకు ఇప్పటికీ ప్రభుత్వాలు వారికి ఇచ్చిన హామీలు ఇంకా నెరవేర్చలేరు కాబట్టి మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ప్రభుత్వం ఆదుకుని అండగా ఉండాల్సిన అవసరం ఉందని మెట్ పల్లి తెలంగాణ జేఏసీ నాయకులు సౌడాల కమలాకర్, కోరుట్ల నియోజకవర్గ బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ తొగిటి అంజయ్య లు కోరారు.

# జగిత్యాల పోలీసులకు రాష్ట్ర స్థాయి గౌరవం

## - 10 మంది పోలీస్ అధికారులకు సేవా పథకాలు

## - ఎంపికైన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రకటించిన ప్రతిష్టాత్మకమైన "సేవా పథకం"లకు ఎంపికైన జగిత్యాల జిల్లా పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేసే పోలీస్ అధికారులకు గుర్తింపు దానంతట అదే వస్తుందని తెలిపారు. ప్రజలకు చట్టపరిధిలో సేవలందించడంతో పాటు ఉన్నతమైన విలువలతో విధులు నిర్వహించడం ద్వారా ప్రజల ప్రశంసలతో పాటు ప్రభుత్వ గుర్తింపు కూడా లభిస్తుందన్నారు. పోలీస్ శాఖలో విశేష సేవలందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ ప్రతిష్టాత్మక పథకాలకు ఎంపిక కావడం గర్వకారణమని, ఈ అవార్డులు ఇతర పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. విధుల్లో రాణించి పొందిన పతకాలు జీవితాంతం మధురస్మృతులుగా నిలిచిపోతాయని ఎస్పీ తెలిపారు.



**సేవా పథకానికి ఎంపికైన అధికారులు వీరే:**

అరీఫ్ అలీ ఖాన్ - ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డీఎస్‌బీ, జగిత్యాల. టి. సూర్య ప్రకాష్ - ఏఆర్ఎస్ఐ, డీఏఆర్, జగిత్యాల. మొహమ్మద్ అబ్దుల్ కలీమ్ - హెడ్ కానిస్టేబుల్-1953, మల్లాపూర్ పోలీస్ స్టేషన్. పీ. రాజయ్య - హెడ్ కానిస్టేబుల్-93, సారంగాపూర్ పోలీస్ స్టేషన్. ఆర్. నర్సింగ రావు - హెడ్ కానిస్టేబుల్-2143, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ (డీఎస్‌బీ అటాచ్‌మెంట్). సీహెచ్. శేఖర్ - హెడ్ కానిస్టేబుల్-1696, మెట్‌పల్లి పోలీస్ స్టేషన్. ఆర్. శేఖర్-హెడ్ కానిస్టేబుల్-21, డీసీఆర్‌బీ, జగిత్యాల. ఎ. శ్రీనివాస్ - ఏఆర్ హెడ్ కానిస్టేబుల్-2869, డీఏఆర్, జగిత్యాల. ఎం. కిరణ్ కుమార్ - పోలీస్ కానిస్టేబుల్-567, బీర్‌పూర్ పోలీస్ స్టేషన్ (సీఎంఎస్ అటాచ్‌మెంట్). కె. జలపతి - పోలీస్ కానిస్టేబుల్-2076, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ (డీఎస్‌బీ అటాచ్‌మెంట్) పథకాలకు ఎంపికైన అధికారులకు జిల్లా పోలీస్ శాఖ తరఫున ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేసారు, భవిష్యత్తులో మరింత ఉత్తమ సేవలందించాలని ఆకాంక్షించారు.

# ఎండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

## - జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎం ఆర్ ఓ ఎడ్ల అనిల్ కుమార్

## - జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీడీవో దొండ కృపాకర్



ఎండపల్లి, జూన్ 02 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రం లో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవి ర్భావ దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం లో ఎమ్మార్వో ఎడ్ల అనిల్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్క రించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు, అలాగే ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీడీవో దొండ కృపాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల విద్యాధికారి కార్యాలయం లో సముద్రాల హరికృష్ణ జాతీయ జెండా ను ఆవిష్కరించారు అలాగే పలు గ్రామపంచాయతీ కార్యాలయాల లో గ్రామ సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు పాఠశాల లో ప్రధానోపాధ్యాయు లు జాతీయ జెండాను ఆవిష్క రించారు. రైతు వేదికల వద్ద ఏవో, జాతీయ జెండా ను ఆవిష్క రించారు. పలు రాజకీయ పార్టీల ఆధ్వర్యం లో మండల పార్టీల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు గ్రామాల కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# బీజేపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## - ధర్మారం మండల బీజేపి పార్టీ అధ్యక్షులు తీగుళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో

ధర్మారం, జూన్ 02 :
( ప్రజా కలం ప్రతినిధి )




పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రం లో మంగళవారం రోజున బీజేపి మండల పార్టీ ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను బీజేపి మండల పార్టీ అధ్యక్షులు తీగుళ్ల సతీష్ రెడ్డి, ఆధ్వర్యం లో ధర్మారం చౌరస్తాలో బీజేపి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో దేవి రాజలింగు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం తెలంగాణ వచ్చి 12 సంవత్సరాలు దాటిన కూడా ఈరోజు వరకు ప్రజలు సుఖ సంతోషాలతో లేకుండా పోయింది 2014లో సుష్మా స్వరాజ్ ప్రతిపక్ష హోదాలో తెలంగాణకు సపోర్ట్ చేయడం సంతోషకరమని ఆయన అన్నారు గత ప్రభుత్వం, ఇప్పుడున్న ప్రభుత్వం తెలంగాణ వస్తే ఎన్నో ఆశలతో ఉన్న 4 కోట్ల ప్రజలు ఈరోజు కంటనీరు పెడుతున్నారని దేవి రాజాలింగు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో బీజేపి సీనియర్ నాయకులు మేడ వేణి శ్రీనివాస్, లక్ష్మణ్, మణికంఠ, రాజేశ్వర్ రెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, వెంకటేశం, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు,

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

## - ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి జానకి కోర్టులో జాతీయ జెండా ఆవిష్కరణ




ధర్మపురి, జూన్ 02 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గౌరవ ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి జానకి కోర్ట్ లో జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు బందేల రమేష్, రామడుగు రాజేష్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాల రమేష్, సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, రౌతు. రాజేష్, మామిడాల శ్రీకాంత్, న్యాయవాదులు గూడ జితేందర్ రెడ్డి, కస్తూరి శరత్, కలమడుగు. కీర్తి, చిలువేరి మనోహర్, హరిప్రసాద్, కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న ఏఎంసి చైర్మన్ గోల్ల తిరుపతి ని హాస్పటల్ లో పరామర్శ

## పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి



ఎండపల్లి, జూన్ 02 : ( ప్రజా కలం ప్రతినిధి ) కరీంనగర్ అక్షయ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంచార్జి ఛైర్మన్ గోళ్ళ తిరుపతి ని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎండపల్లి మాజీ సర్పంచ్ అందుర్తి గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జువ్వాడి భవన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 2 (ప్రజాకలం)

పట్టణంలోని జువ్వాడి భవన్ లో తెలంగాణ ఆవిర్భావం దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రైస్, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్,కౌన్సిలర్లు అజయ్, నరేశ్, బత్తుల నరేశ్, మాసుల ప్రవీణ్, మహేశ్, అజీమ్, రమేశ్, ముఖీమ్, మాధవరెడ్డి, గజం రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ధ్యావన పెల్లి రాజారామ్,పిప్పరా రాజేశ్, నాగభూషణం, రాజగోపాల్, జాకీర్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ జెట్టి లక్ష్మణ్, నాయిని సురేశ్, షేక్ మమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అజారుద్దీన్ ను కలిసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి జూన్ 2( ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు జగిత్యాల జిల్లాకు విచ్చేసిన మైనారిటీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంత్రికి శాలవుతో సత్కరించి పూల మొక్కని అందజేసి స్వాగతం పలికారు.



# మేడిపల్లిలో తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం పాల్గొన్న బి.ఆర్.ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు



మెట్‌పల్లి రూరల్, జూన్ 02:(ప్రజా కలం): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాడు జరిగిన ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మరుగ్గా పాల్గొన్న మేడిపల్లి గ్రామ ఉద్యమకారులను మంగళవారం బి.ఆర్.ఎస్ శ్రేణులు ఘనంగా సన్మానించాయి. మెట్‌పల్లి మండలం మేడిపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాడు ఉద్యమ కాలంలో ముందుండి నడిచిన మేడిపల్లి బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పింజరి బొర్రయ్య, దూలూరి రాజలింగం లను ఈ సందర్భంగా శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్రావతరణ కోసం వారు చేసిన పోరాటాలు, అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు నాయకులు కొనియాడారు. నాడు ఉద్యమ సమయంలో అరెస్టులకు, కేసులకు భయపడకుండా స్వరాష్ట్ర సాధనకై పోరాడిన ప్రతి ఒక్కరూ మనకు గర్వకారణం. అని మేడిపల్లి మాజీ సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి బి.ఆర్.ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు గంగాధర్, సురేష్ గౌడ్, రమేష్, శంకర్, జలంధర్ యాదవ్, మనోజ్ గౌడ్, రవి రెడ్డి, శ్రీను రెడ్డి, నవీన్ గౌడ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం**

నిర్మల్ జూన్ 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

కలెక్టరేట్లో మంగళవారం ఉదయం 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలలో భాగంగా, ప్రభుత్వ విప్ జిల్లా ప్రగతికి సంబంధించిన సందేశాన్ని శాఖల వారీగా చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా నిర్మల్




జిల్లా అద్భుత ప్రగతి సాధిస్తుందని వివరించారు. పేదలకు ఎన్నో రకాల పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు మంజూరైన 74 కోట్ల 93 లక్షల రూపాయల చెక్కును, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్ కు సంబంధించి 3 కోట్ల 94 లక్షల 91 వేల 512 రూపాయల చెక్కును అందించారు.

వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు.

ఈ వేడుకల్లో భాగంగా పలువురు విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

వేడుకల అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈ రాష్ట్రావతరణ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్ర రెడ్డి, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**



నిర్మల్ జూన్ 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు అధికారులు, సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.అంతకు ముందు జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, జిల్లా పోలీస్ ఏ.ఆర్ హెడ్ క్వార్టర్స్ లో ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్ (అడ్మిన్) జాతీయ పథకాన్ని ఎగుర వేశారు.

ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, నిర్మల్ డి ఎస్పీ శ్రీనివాస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు,ఆర్ ఐ లు,ఎస్సైలు, ఆర్.ఎస్.ఐ లు,పోలీసు సిబ్బంది, డి.పి.ఓ సిబ్బంది,హోం గార్డులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణకై శక్తులన్నీ ఏకం కావాలి

**- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



పెద్దపల్లి,జూన్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 వసంతాలు పూర్తి చేసుకుని నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన, పట్టణంలోని ప్రతి వార్డులోనూ నిర్వహించిన ఈ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఇందులో భాగంగా పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని అమరవీరుల స్థూపానికి, అయ్యప్ప టెంపుల్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సమకూడిన నాయకులు,కార్యకర్తలందరితో కలిసి తెలంగాణ అస్తిత్వాన్ని,హక్కులను ప్రాణపణంగా కాపాడుకుంటామని తెలంగాణ రక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ నేత,తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సాగించిన 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే స్వరాష్ట్రం సిద్ధించిందని గుర్తుచేశారు. కేసీఆర్ పదేళ్ల అద్భుత పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది,తలసరి ఆదాయంలోనూ,జాతీయ వృద్ధిలోనూ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందని కొనియాడారు.గత రెండున్నర సంవత్సరాలుగా రాష్ట్ర పాలన తెలంగాణ వ్యతిరేక శక్తుల చేతుల్లోకి వెళ్లడంతో ఉమ్మడి రాష్ట్ర నాటి దుస్థితి మళ్లీ దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమలుకాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను దగా చేస్తోందని మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రజావ్యతిరేక,అప్రజాస్వామిక విధానాల వల్ల రైతులు, మహిళలు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో భూదందాలు,అక్రమాలు మిన్నంటాయని ఆయన ఆరోపించారు. తెలంగాణ గడ్డపై సమైక్యవాదుల బొమ్మలను ఏర్పాటు చేస్తుంటే చూస్తూ ఊరుకోవద్దని,మనల్ని మనం రక్షించుకోవడానికి తెలంగాణ శక్తులన్నీ మళ్లీ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణానికి, అస్తిత్వ రక్షణకు ప్రతి ఒక్కరూ గొంతెత్తి పోరాడాలని,కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ తల్లి ఆశయాలను నెరవేర్చడానికి పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్,కౌన్సిలర్ నెన్నం సుజాత రవీందర్,ముఖ్య నాయకులు సయ్యద్ మోబిన్,పెంచాల శ్రీధర్,పూదరి చంద్రశేఖర్,నాంసాని సరేష్ బాబు, ఖదీర్ ఖాన్,రేవెల్లి స్వామి,బెక్కం ప్రశాంత్,లైసెట్టి బిక్షపతి, ముకీం, కోదం కిషోర్, చంద్రమౌళి, లవన్ కుమార్,కొంతం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సేవలో భాగస్వాములు కావాలి

**- రక్షణ రంగ ఉద్యోగాలు సాధించిన యువతులను అభినందించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,జూన్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన యువతులు సిలివెరి శ్రీజ,చిప్ప శశివర్షిణి భారత సైన్యంలో అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపికైన యువతులను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ. దేశ సేవ కోసం భారత సైన్యం,భారత వైమానిక దళంలో చేరడం ఎంతో గౌరవప్రదమైన విషయమని అన్నారు. యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన ఇద్దరు యువతులు అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపిక కావడం జిల్లా యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా నుంచి మరింత మంది యువత, ముఖ్యంగా యువతులు భారత సైన్యం,వైమానిక దళం,నౌకాదళం వంటి రక్షణ రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకొని దేశ సేవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యువశక్తి ప్రోగ్రామ్ ద్వారా యువతకు అవసరమైన శిక్షణ,మార్గదర్శనం,నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు సహాయ సహకారాలు అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు ఈ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన యువతుల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా అధికారులకు,యువశక్తి ప్రోగ్రామ్ నిర్వాహకులకు,శిక్షణ అందించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లెంకల మహిపాల్ రెడ్డి,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల వేదికగా ప్రభుత్వ సంక్షేమం

**జూన్ 4 నుంచి ఊరూరా ప్రజాపాలన ప్రగతి సభలు - సీఎస్ కె. రామకృష్ణారావు**

పెద్దపల్లి,జూన్02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు జూన్ 4, 6, 8,10న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ,వార్డు సభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ముగింపు వేడుకలు,ఖరీఫ్ సన్నద్ధత,పర్యావరణ పరిరక్షణ,విపత్తు నిర్వహణ తదితర అంశాలపై డీజీపీ సి.వి.ఆనంద్,వ్యవసాయ శాఖ కార్యదర్శి కె.సురేంద్ర మోహన్, పంచాయతీ రాజ్ కమిషనర్ దివ్యలతో కలిసి ఆయన హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ కోయ శ్రీహర్ష,డీసీపీ రామ్ రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నాలుగు రోజుల వ్యవధిలోనే అన్ని గ్రామాలు,మున్సిపల్ వార్డులలో ఈ సభలు పూర్తయ్యేలా సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ సభల ద్వారా ప్రభుత్వ పథకాలు,ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం, సాగునీటి పనుల పురోగతిపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ధాన్య కొనుగోళ్లు చేపడుతున్నందున,దీనిపై జరిగే ఎలాంటి వ్యతిరేక ప్రచారాన్నైనా అధికారులు సమర్థవంతంగా తిప్పికొట్టాలని స్పష్టం చేశారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,నకిలీ విత్తనాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




ఈ ఏడాది రాష్ట్రంలోని 21 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున,వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి కందులు,జొన్నలు,మొక్కజొన్న, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ కార్యదర్శి కె.సురేంద్ర మోహన్ తెలిపారు. మరోవైపు,సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని,రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగు కాలువల శుభ్రత,ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య సూచించారు. వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ కురిసే వర్షాలు భారీ స్థాయిలో ఉండి వరదలు వచ్చే ప్రమాదం ఉన్నందున,ప్రతి జిల్లాకు ప్రత్యేక విపత్తు నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు. గ్రామసభల నిర్వహణలో పోలీస్ శాఖ అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ,మహిళల భద్రత,డ్రగ్స్ నియంత్రణ,రోడ్డు భద్రత వంటి కీలక అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని డీజీపీ సి.వి.ఆనంద్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ నరేందర్,జిల్లా విద్యుత్ శాఖ అధికారి గంగాధర్,డిఎల్పిఓ దేవకీదేవి,జిల్లా స్థాయి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సాగుతున్న పాఠశాల భవనపు నిర్మాణ పనులు

**భవన నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్ కొమ్ము కృష్ణ - అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

నందిగామ జూన్ 02 (ప్రజా కలం):ప్రతినిధి

నందిగామ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాల పనులను పరిశీలించిన నందిగామ సర్పంచ్ కొమ్ముకృష్ణ పాలకవర్గం. పఠశాల భావనపు పనులు ముమ్మరంగా సాగుతున్నాయని గ్రామ అభివృద్ధికి మన షాద్నగర్ నియోజకవర్గం లో విద్యకు, విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పాఠశాలల నిర్మాణాలు చేపట్టి వాటి రూపురేఖలు మారుస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నందిగామ మండల కేంద్రంలో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న హైస్కూల్ నిర్మాణ పనులను మంగళవారం జెండా వందనం అనంతరం సర్పంచ్ కొమ్ము కృష్ణ తో కలిసి ఉప



సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్, ఏఎంసి మార్కెట్ డైరెక్టర్ చాకలి నర్సింలు, పరిశీలించారు. వీరితోపాటు వార్డు సభ్యులు అగ్గిప్రసాద్, బొమ్మగళ్ళ నర్సింలు, టైలర్ కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ చించేటి కృష్ణగౌడ్, ఎర్రగారి రమేష్, గంగిశెట్టి శ్రీశైలం తదితరులున్నారు.

# దళితులపై దాడులు చేస్తే ఊరుకునేది లేదు

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పాటకుల మహేష్**



జులపల్లి,జూన్02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జులపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న దళిత ఉద్యోగిపై దాడి చేసి,కులం పేరుతో దూషించిన జులపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్‌ను వెంటనే పార్టీ నుండి బహిష్కరించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పాటకుల మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావుతో పాటు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డికి ఈరోజు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాటకుల మహేష్ మాట్లాడుతూ దళితులపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని,బీజేపీ ఇలాంటి హింసాత్మక ప్రవర్తన కలిగిన వ్యక్తులను ఎంతమాత్రం ప్రోత్సహించకూడదని స్పష్టం చేశారు. తాము అంబేద్కర్‌ను గౌరవిస్తామని,బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటామని గొప్పలు చెప్పుకునే బీజేపీ,దళిత ఉద్యోగిపై జరిగిన ఈ దాడిని ఎందుకు ఖండించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనను ఖండించకపోతే ఇది దళితులపై బీజేపీ చేసిన దాడిగానే భావించాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. క్రమశిక్షణకు మారుపేరని చెప్పుకునే బీజేపీలో ఇలాంటి క్యారెక్టర్ ఉన్న వ్యక్తులను ఇంకా ఎలా కొనసాగనిస్తున్నారో రాష్ట్ర,జిల్లా నాయకత్వాలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ సదరు మండల అధ్యక్షుడిని పార్టీ నుంచి తక్షణమే బహిష్కరించకపోతే,రాబోయే రోజుల్లో అన్ని దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా బీజేపీ కార్యాలయం ముంగట ధర్నా నిర్వహిస్తామని పాటకుల మహేష్ హెచ్చరించారు.

# పారిశుద్ధ కార్మికులకు సన్మానం



ఇబ్రహీంపట్నం జూన్ 02 (ప్రజా కలం ప్రతినిధి )

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పుప్పాల నర్సయ్య ఆధ్వర్యంలో టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ చేసి గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను శాలువాతో ఘనంగా సత్కరించారు. వాళ్ళు చేసే పనులను వివరించారు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు. దుద్దుల మైపాల్, కోటి అరుణ్, సమ్మెట రఘు, నేమూరి నరేష్, సుంకరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

**- తెలంగాణ అమరవీరుల జ్ఞాపకార్థం**

**- వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన నందిగామ యువకులు**




నందిగామ జూన్ 02 (ప్రజా కలం):ప్రతినిధి

ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నందిగామ గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేసిన సందర్భంగా నందిగామ యూవకులు మాట్లాడుతూ..ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారుప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నదని. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమర వీరులను, తమ ఉద్యోగాలు, ఆస్తులు త్యాగం చేసి ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడిని కృతజ్ఞతతో స్మరించుకుంటూ ఉద్యమాభివందనాలు తెలుపుతు ఫౌండేషన్ లో వృద్ధులకు నందిగామ యువకులు (సీఎం) నరేందర్ రెడ్డి,ఎదిరే శ్రీధర్ గౌడ్, రాయప్పగారి మైపాల్ రెడ్డి, అగ్గి కృష్ణ గౌడ్, పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

# కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్రావిర్భావ వేడుకలు.

నిర్మల్ జూన్ 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)



జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం, తెలంగాణ 13 వ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి.

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ పతాకం ఆవిష్కరించి, జాతీయ గీతపాలన చేశారు.

పలువురు పాఠశాలల విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ బహుమతులు పంచి, మిఠాయిలు అందించారు. అందరికీ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు తల్లి సాక్షిగా అమరవీరుల ప్రాణ త్యాగాలా ప్రతిఫలం తెలంగాణ రాష్ట్రం

- తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
- నందిగామ సర్పంచ్ కొమ్ము క్రిష్ణ




నందిగామ జూన్ 02 (ప్రజా కలం):ప్రతినిధి

తెలంగాణ రాష్ట ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ గ్రామంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ కొమ్ము క్రిష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము క్రిష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల, సాధనకై జరిగిన చరిత్రమాకా పోరాటామని, తెలంగాణ ప్రజలకు న్యాయం జరగలానే లక్షంతో విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు,ఉద్యమంలో పాల్గొన్నారని ఈ పోరాటంలో మారేందరో ప్రాణత్యాగాలు చేసారని వారి త్యాగాలా ఫలితమే ఈ తెలంగాణ రాష్టం ఆవిర్భవించిదని.ఈ రాష్టం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్ , వార్డు సభ్యులు,శివగల్ల సురేష్,అగ్గి ప్రసాద్ గౌడ్, అగ్గి మమతాసురేష్ గౌడ్, శివగల్ల ప్రవీణ్,చించెట్టి లతాశివకుమార్ గౌడ్,బంట్రుపు జంగయ్య గౌడ్, గ్రామ పెద్దలు, యువకులు, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## అమరవీరుల త్యాగాలా ఫలమే తెలంగాణ రాష్టం

**తెలంగాణ రాష్టం ఆవిర్బవా దినోత్సవంలో త్రివర్ణ పతాకం రెపరెపలు ఎందరో మహానుభావుల త్యాగాలా స్పూరి ఫలం తెలంగాణ రాష్టం వెంకమ్మగూడా సర్పంచ్ గొర్లపల్లి అశోక్**



నందిగామ జూన్ 02 (ప్రజా కలం):ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ మండలకేంద్రంలోని వెంకమ్మగూడా గ్రామాల్లో మంగళవారం రోజు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి అనంతరం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటేలా గ్రామాల్లో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.

## ఎందరో మహానుభావుల త్యాగాల స్పూరి ఫలం తెలంగాణ రాష్టం

**జాతీయ పథకాన్ని ఎగరవేసిన సర్పంచ్ భూపాన్ని సవరన్న**



గద్వాల ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం న్యూస్ ) జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం పరిధిలోని చిన్న పాడు గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ భూపాని సవరన్న చేతుల మీదుగా జాతీయ పతాకాలని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూపాని సవరణ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ సవరన్న,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు.

## ఘనంగా పెద్దపల్లిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుక



గద్వాల ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం న్యూస్) తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతి కార్యాలయంలో పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి గ్రామ స్థులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అవతరణ దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు.అదే విధంగా దశాబ్దాల సుదీర్ఘ పోరాటాలు అమరవీరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ప్రత్యేకంగా అవతరించిందని తెలిపారు.. ఈ చారిత్రక దినం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు స్వయం పాలనకు ప్రతీక అని అన్నారు.అనంతరం పంచాయతి సిబ్బందికి డ్రెస్ కోడ్ కిట్టు లను పంపిణీ చేశారు.అలాగే గ్రామస్థులకు ఇంటి పరిసర ప్రాంతంలో స్వంతంగా కూరగాయలు పండించడం కొరకు కూరగాయ విత్తనాలు అందజేశారు.

# "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" పర్యావరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- వర్షాకాల సన్నద్ధతకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- ఈ నెల 4, 6, 8, 10 వ తేదీల్లో గ్రామ సభలు నిర్వహించాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు




నిర్మల్, జున్ 2(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు, వర్షాకాలం సన్నద్ధత, గ్రామసభల నిర్వహణ, తదితర అంశాలపై హైదరాబాదు నుంచి సిఎస్ రామకృష్ణ రావు, రాష్ట్ర డిజిపి సి.వి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. అన్ని కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు. ఈనెల 4, 6, 8, 10 వ తేదీలలో గ్రామ, వార్డు సభలను ఏర్పాటు చేసి వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సభలలో ముఖ్యంగా రైతులకు రానున్న వర్షాకాలం, వాతావరణ పరిస్థితులు, పంటల సాగు వంటి అనేక విషయాలను వివరించాలన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో మండల స్థాయి అధికారులు మొదలుకొని ప్రజా ప్రతినిధులు ప్రజలు మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వర్షాకాలం, ఆకస్మిక వరదలు, విపత్కర పరిస్థితులపై అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పోలీసులు, అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు పరస్పరం సమన్వయంతో ఉండాలని తెలిపారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఈనెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామ వార్డు సభలు ఏర్పాటు చేసి వివిధ అంశాలపై రైతాంగానికి, ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. దీంతో పాటుగానే ఎస్ఐఆర్ ప్రక్రియపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

అనంతరం తహసిల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. పెండింగ్ భూభారతి, సాదా బైనామా దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ వీసీలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఎస్ డిసిఎల్ఎ నాయక్వాడి జల కుమారి, డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ గంగారెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల త్యాగం, తెలంగాణ ఉద్యమకారుల పోరాటం, మేధావుల మేదో మధనం మేలవింపే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

ఖమ్మం జూన్ 02(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ లో అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముఖ్యంగా విద్యార్థులు , న్యాయవాదులు , ఉద్యోగస్తులు , డాక్టర్లు , వివిధ ప్రజా సంఘాలు మరియు తెలంగాణకు అనుకూలంగా ఉన్న రాజకీయ పార్టీలు పోరాటం చేస్తే గాని ఈరోజు తెలంగాణ రాలేదు . మేధావుల యొక్క మేధో మదనం తెలంగాణ రాష్ట్ర సాధనకు చాలా దోహదపడిందని అన్నారు . ప్రొఫెసర్ జయశంకర్ సార్ సిద్ధాంతం తెలంగాణ సాధనకు మూలం . స్వరాష్ట్రం కోసం 1969 నుండి 2014 వరకు తెలంగాణ ఆత్మ గౌరవం కొరకు ,నీళ్ళు,నిధులు , నియమకాల కొరకు అలుపెరగని పోరాటం చేస్తే గాని ఈ తెలంగాణ ఏర్పడలేదు . తొలి ఉద్యమంలో 369 మంది , మలిదశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకుంటే కానీ మనకు ఇప్పుడు ఉన్నటువంటి తెలంగాణ రాలేదు . అంటే దాని అర్థం ఏమిటంటే త్యాగాల పునాదుల మీద ఈ తెలంగాణ ఏర్పడిందని ,పోరాటాల పురిటి గడ్డ అయినటువంటి తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాల వల్ల సిద్ధించింది . ప్రధమ ఉద్యమకారుడైన ప్రకాష్ కుమార్ జైన్ ఖమ్మం గార్లవాసి , మలిదశలో ఉద్యమకారులు శ్రీకాంత్ చారి , ఇషన్ రెడ్డి , యాదన్న , యాది రెడ్డి , ఠను నాయక్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది ఆత్మహత్యలు చేసుకోవడం



వల్ల సోనియాగాంధీ తీవ్రమైన మనస్థాపనకు గురై తెలంగాణను ప్రకటించింది . తెలంగాణ అంటేనే ఆత్మగౌరవం . తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , తవిడి శెట్టి రామారావు , గుంతేటి వీరభద్రం , పగడాల నరేందర్ , బచ్చల పద్మాచారి , నెలవెల్లి వెంకటేశ్వరావు , షేక్ అబ్బాస్ , బత్తిన మధుగౌడ్ , లింగనబోయిన సతీష్ , రవిచంద్ర చౌహాన్ , దేవిరెడ్డి విజయ్ , బాలిన భాస్కర్ రెడ్డి , దరిపల్లి వీరబాబు , మోత్కురి వేంకటేశ్వరా చారి , భుక్య శ్రీనివాస్ నాయక్ , దరిపల్లి వీరబాబు , గోవిందు , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , కోడిరెక్క ఉమాశంకర్ , గాజుల రవి కుమార్ , ఆసిఫ్ , బురాన్ , కోటేశ్ యాదవ్ , బాసాటి హనుమంతరావు , రెడ్డబోయిన వరలక్ష్మి , గ్లోరి , కమలమ్మ , ధనలక్ష్మి , స్వరూప , కోసూరి వీరబాబు , పగడాల నాగరాజు , పగడాల శీను ,గాలి రాము , ఇనుప శీను , లంజేపల్లి బాబు , నార్పొంగు వెంకట్ , పరికపెల్లి ఎల్లయ్య ,ఎస్ కే యాకూబ్ , సుందర్రావు తదితరులు పాల్గొన్నారు .

## జర్నలిస్ట్ కూరకుల గోపి మృతి పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెడ్డి దిగ్భ్రాంతి

ఖమ్మం జూన్ 02(ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, 'జనంసాక్షి' బ్యూరో ఇన్‌చార్జి, సీనియర్ జర్నలిస్ట్ కూరకుల గోపి ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తీవ్ర ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గోపి మరణవార్త తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. జర్నలిజం రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గోపి మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని, శోకసంతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్ట్ గోపి కుటుంబానికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## ఖమ్మంలో ఘనంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, టీఎంహెచ్డీ నేత డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ అమరవీరులకు నివాళి



ఖమ్మం జూన్ 02(ప్రజా కలం న్యూస్ )తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఖమ్మం నగరం పెవలెను గ్రౌండ్ మైదానం రాగణం అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మలిదశ ఉద్యమాల్లో అమరవీరులకు నివాళులర్పిస్తూ భౌగోళిక తెలంగాణలో నిధులు నియామకాలు నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు ఉపాధి కల్పిస్తానని చెప్పి మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని రాబోవు రోజుల్లో ప్రజలు ఏకమై సామాజిక తెలంగాణ కోసం కలిసి ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎంహెచ్డీ నగర అధ్యక్ష కార్యదర్శులు కుక్కల రామకృష్ణ ఆర్కే పగిడి ముక్కుల విజయకుమార్ రఘునాథపాలెం మండలం అధ్యక్షులు కాంపాటి ఉపేందర్ కంచర్ల శ్రీనివాస్ వెంకన్న ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమకారులు శ్రీహరి చిర్రా రవి తెలంగాణ శ్రీను దేవి రెడ్డి విజయ్ ప్రభాకర చారి అంబేద్కర్ నాగరాజు వెంకటేశ్వర్లు ప్రభాకర్ బిక్షం తదితరులు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.

## జాతీయ పథకాన్ని ఎగరవేసిన సర్పంచ్ వై. శైలజ శ్రీనివాసరెడ్డి

గద్వాల ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం న్యూస్)

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామపంచాయతి కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ వై శైలజ, శ్రీనివాస్ రెడ్డి గ్రామస్థులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అవతరణ దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు. అదే విధంగా దశాబ్దాల సుదీర్ఘ పోరాటాలు అమరవీరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ప్రత్యేకంగా అవతరించిందని తెలిపారు.ఈ చారిత్రక దినం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు స్వయం పాలనకు ప్రతీక అని అన్నారు.అనంతరం పంచాయతి సిబ్బందికి డ్రెస్ కోడ్ కిట్టు లను పంపిణీ చేశారు. అలాగే గ్రామస్థులకు ఇంటి పరిసర ప్రాంతంలో స్వంతంగా కూరగాయలు పండించడం కొరకు కూరగాయ విత్తనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి, ఉప సర్పంచ్ చాపల కండ్ల కర్రన్న, వార్డ్ సభ్యులు,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్,




# గద్వాల చేనేత పార్క్.. శంకుస్థాపనలకే పరిమితమా?

గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం న్యూస్)

జోగులాంబ గద్వాల జిల్లా చేనేత కళకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. గద్వాల చీరలకు దేశ విదేశాల్లో పేరు ఉన్నప్పటికీ, చేనేత కార్మికుల నైపుణ్యాభివృద్ధి, ఉపాధి విస్తరణ కోసం ప్రతిపాదించిన గద్వాల చేనేత పార్క్ మాత్రం ఏళ్ల తరబడి కాగితాలకే పరిమితమైందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 2007లో గద్వాల పట్టణానికి 9 కిలోమీటర్ల దూరంలో పుట్టన్‌పల్లి స్టేజి సమీపంలోని ఎర్రవల్లి చౌరస్తా వద్ద ప్రధాన రహదారి పక్కన 47.25 ఎకరాల భూమిని చేనేత పార్క్ కోసం కేటాయించారు. అనంతరం 2008 అక్టోబర్ 5న ముఖ్యమంత్రి హోదాలో ఆయన శంకుస్థాపన చేసి, సుమారు రూ.50 లక్షలతో స్థలానికి బౌండరీస్ హద్దులు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్ర విభజన అనంతరం కూడా ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. 2018 జనవరి 31న అప్పటి చేనేత, జౌళి శాఖ మంత్రి కేటీఆర్ గద్వాలలో పర్యటించి మరోసారి చేనేత పార్క్‌కు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆ సందర్భంగా కామన్ వర్క్ షెడ్, పరిపాలన భవనం, ప్రహరీ గోడ తదితర మౌలిక వసతుల నిర్మాణానికి భారీ ప్రణాళికలు ప్రకటించారు.

2022లో సుమారు రూ.52 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టుకు డీపీఆర్ (డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్.) సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించినట్లు సమాచారం. తొలి విడతలో రూ.21 కోట్ల నిధులు అవసరమని ప్రతిపాదించినప్పటికీ, మాస్టర్ వీవర్స్ నుంచి 30 శాతం వాటా చెల్లించాలని నిబంధన విధించడంతో ప్రాజెక్టు ముందుకు కదల్లేదని చేనేత వర్గాలు చెబుతున్నాయి.



దశాబ్దాలుగా గద్వాల చేనేత పార్క్ పేరు వినిపిస్తున్నా, భూమి కేటాయింపులు, శంకుస్థాపనలు, ప్రకటనలకే పరిమితమైందని కార్మికులు విమర్శిస్తున్నారు. చేనేత రంగం సంక్షోభంలో ఉన్న ఈ సమయంలో పార్క్ నిర్మాణం జరిగితే ఆధునిక వసతులు, శిక్షణ, మార్కెటింగ్ అవకాశాలు, వేలాది కుటుంబాలకు ఉపాధి లభించే అవకాశముందని వారు పేర్కొంటున్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో చేనేత రంగ పునరుద్ధరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్వాల చేనేత కార్మికుల సమస్యలను గుర్తించి, పెండింగ్‌లో ఉన్న చేనేత పార్క్ నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కార్మికులు కోరుతున్నారు.

"శంకుస్థాపనలతో కాదు.. నిర్మాణాలతోనే చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలి. గద్వాల చేనేతకు తగిన గౌరవం దక్కాలంటే చేనేత పార్క్‌ను వెంటనే కార్యరూపం దాల్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా జి. వెంకటనారాయణ




గద్వాల ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం న్యూస్)

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా జి. వెంకటనారాయణ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న జిల్లా అధికారి శివానంద స్వామి మహబూబ్ నగర్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానం లో వెంకటనారాయణ పదవి బాధ్యతలను స్వీకరించిన అనంతరంమర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్ సరిత ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో పశుసంవర్ధక రంగ అభివృద్ధి, గొర్రెలు-మేకల పెంపకందారుల సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గద్దె పై జాతీయ పతాకం ఆవిష్కరణ



గొల్లపల్లి జూన్ 02 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ గద్దె పై ఆ పార్టీ నాయకులు జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన తీరు పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కూడా రాష్ట్ర అవతరణ దినోత్సవంలో పార్టీ గద్దె పైజాతీయ పతకాన్ని ఎగురవేసి విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ ఘటన మళ్ళీ పునరావృతం కావడంతో మరోసారి ప్రజల్లో చర్చకు దారి తీసింది. పార్టీ గద్దెల పై జాతీయ పతకాన్ని ఆవిష్కరించి అగౌరపర్చడం సరికాదని నాయకులు నిబంధనలు పాటించి తమ తీరు మార్చుకోవాలని పలువురు సూచించారు.

## తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి జగ్గాసాగర్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన




మెట్‌పల్లి రూరల్,జూన్ 02:(ప్రజా కలం):తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పలువురు ప్రజాప్రతినిధులు, జేఏసీ నాయకులు కొనియాడారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అమరవీరుల చిత్రపటాల ఎదుట కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ, జోహార్ తెలంగాణ అమరవీరులు అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. వారి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మలిదశ జేఏసీ మండల అధ్యక్షులు ముదాం శ్రీనివాస్, జగ్గాసాగర్ గ్రామ ఉపసర్పంచ్ లక్క చిన్నయ్య, వెల్లుల్ల గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు జేఏసీ, రాజకీయ పక్షాల నాయకులు కొమ్ముల రాజు పాల్ రాజు, దాకురి వెంకటేష్, ముద్దం బాలరాజు, పుప్పల రాజేందర్, అలాగే స్థానిక యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అమర వీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు**

**ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు... జాతీయ జెండా ఆవిష్కరణ...**

మల్హర్, జూన్ 02 ప్రజాకలం ప్రతినిధి : మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్లలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిచెర్ల హనుమాన్ సెంటర్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టియూఎఫ్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్ హాజరై మాట్లాడారు. దశాబ్దాల ఆకాంక్ష, ఎందరో వీరుల ఆత్మబలిదానాలు, అక్రమ కేసులు, అరెస్టులను లెక్కచేయకుండా జైలు గోడలను ముద్దాడిన త్యాగధనుల పోరాట ఫలితమే నేటి తెలంగాణ స్వరాష్ట్రం అని కొనియాడారు. కవుల అక్షరాలు, కళాకారుల పాటల ఉద్యమ కెరటాల వల్లనే తెలంగాణ సిద్ధించిందన్నారు.అయితే, గత ప్రభుత్వం ఉద్యమకారులను, ఉద్యమ ఆకాంక్షలను పూర్తిగా విస్మరించిందని వారు విమర్శించారు. ఎందరో కొట్లాడి సాధించిన తెలంగాణను కేవలం ఒక్కడి వల్లే వచ్చిందనే అహంకారపూరిత మాటలతో అమరుల త్యాగాలను, ఉద్యమకారులను అవమానించారని మండిపడ్డారు. అందుకే తెలంగాణ సమాజం గత పాలకులకు తగిన గుణపాఠం చెప్పిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల టియూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, ఐటిఐత వెంకటస్వామి, చొప్పరి రాజు, షేక్ చాంద్ పాషా, బండారి యశోద, గద్దం సమ్మక్క, మీనుగు నాగేష్, ఆకుల రాజేశం, ఆకుల సదానందం, బండారి శంకరయ్య, గణేష్, రేకుంట గోవర్దన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# షాద్ నగర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి

## – స్టేషన్ ఫిర్యాదులు, రికార్డులు పరిశీలించిన కమిషనర్...






షాద్ నగర్ జూన్ 02 (ప్రజా కలం):ప్రతినిధి

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ సిపీ తరుణ్ జోషి షాద్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సందర్శించి పోలీస్ స్టేషన్ పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పలు అంశాలను పరిశీలించి శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల దర్యాప్తు, నివారణ చర్యలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై పోలీస్ స్టేషన్ పనితీరును సమీక్షించారు. స్టేషన్ రికార్డులు, పెండింగ్ దర్యాప్తులు, వినతుల పరిష్కారం, నేర గణాంకాలు, శాఖాపరమైన కార్యక్రమాల అమలును పరిశీలించారు. ప్రజలకు అనుకూలంగా, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా మరియు వృత్తిపరమైన పోలీసింగ్‌ను అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల ఫిర్యాదులకు తక్షణ స్పందన ఇవ్వాలని, నేర కేసుల దర్యాప్తును నాణ్యంగా నిర్వహించాలని ఆదేశించారు. బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి, ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించడం ద్వారా పోలీసు-ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంపొందించాలని సూచించారు. గ్రామ పోలీసు అధికారులు గ్రామాలలో సమాచార సేకరణను చురుకుగా నిర్వహించి, అనుమానాస్పద కదలికలు మరియు కార్యకలాపాలను వెంటనే నివేదించాలని ఆదేశించారు. గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలతో సన్నిహిత సమన్వయం కొనసాగించి, సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. రౌడీ షీటర్లు, అలవాటు నేరస్తులు మరియు సంఘ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనే వ్యక్తులపై సమర్థవంతమైన పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ కార్యకలాపాలు, సైబర్ నేరాలు, జూదం మరియు ఇతర నేరాల నియంత్రణకు మరింత కృషి చేయాలని సూచించారు. మహిళల భద్రత, బాలల సంరక్షణ, వృద్ధుల రక్షణ మరియు ప్రజల్లో అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. నేరాల గుర్తింపు మరియు దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ సాధనాలను వినియోగించాలని అధికారులకు సూచించారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, వృత్తి నైపుణ్యం మరియు నైతిక విలువలను పాటించాలని ఆదేశించారు. శాంతి, సామరస్య వాతావరణం మరియు ప్రజా శాంతిభద్రతలను కాపాడేందుకు ముందస్తు పోలీసింగ్ మరియు నివారణ చర్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు సమర్థవంతమైన, పౌర కేంద్రిత పోలీసింగ్ సేవలు అందించేందుకు అంకితభావంతో, నిబద్ధతతో, వృత్తిపరంగా పనిచేయాలని అన్ని హోదాల సిబ్బందికి పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్ పనితీరుపై కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజల భద్రత, రక్షణ మరియు పోలీసు శాఖపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ జోన్ డీసీపీ శిరీష, ఏసీపీ తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే ప్రక్రియను నిర్దిష్టమైన ప్రమాణాలతో నిర్వహించాలి

## సర్వే వివరాల డేటా ఎంట్రీ, మ్యాప్ తయారీ త్వరితగతిన పూర్తి చేయాలి

## తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో చేస్తున్న రీ సర్వే

## అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం,పాలేరు , జూన్ 02 ( ప్రజా కలం న్యూస్)

రీ సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్దిష్టమైన ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.

తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం పరిశీలించి రీ సర్వే నిర్వహిస్తున్న అధికారులకు పలు సూచనలతో దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, కాకరవాయి గ్రామంలో ఆర్ఎస్ఆర్ పట్టా విస్తీర్ణం, భూ వివాద సమస్యల పరిష్కారం, భూ రికార్డుల నవీకరణ లక్ష్యంగా రీ సర్వే చేపట్టి, భూముల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయనున్నట్లు చెప్పారు. రైతు వేదిక కేంద్రంగా ఆధునిక సాంకేతికతతో వివరాలను కచ్చితత్వంతో నమోదు చేస్తున్నామని, గ్రామంలో రీ సర్వే నిర్వహణ కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేసి, ప్రతి బృందంలో ఒక సర్వేయర్, జీపీవోలు ఉంటారని తెలిపారు. రీ సర్వే ప్రక్రియలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, జీవో ప్రకారం విధి విధానాలు అమలు చేయాలని నిబంధనల ప్రకారం పూర్తి ప్రక్రియను గుర్తించి అమలు చేయాలని సూచించారు. ఇందుకోసం ఎస్ఓపీ సిద్ధం చేసుకుని దశలవారీ విధానాన్ని ఖచ్చితంగా అనుసరించాలని తెలిపారు. గ్రామంలోని అన్ని రహదారులు, ప్రజా స్థలాలు, ప్రభుత్వ భూములు, ప్రభుత్వ సంస్థల భూముల వివరాలను కోఆర్డినేట్లతో సహా ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.




ప్రభుత్వ భూముల వివరాలను స్పష్టంగా పంచనామా చేసి నమోదు చేయాలని సూచించారు. ప్రతి రైతు పేరు, భూ విస్తీర్ణం, పూర్తి వివరాలు సేకరించి నమోదు చేయాలని సూచించారు. ప్రతిరోజూ సర్వే నివేదికలు సమర్పించాలని, సర్వే వివరాల డేటా ఎంట్రీ, మ్యాప్ తయారీ ప్రక్రియ సమాంతరంగా కొనసాగాలని తెలిపారు. ఈ గ్రామంలో ఆర్ఎస్ఆర్ పట్టా విస్తీర్ణ సమస్యలు ఉన్నందున వాటి పరిష్కారం కోసం రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. రీ సర్వే ద్వారా ఎవరూ తమ భూమి విస్తీర్ణాన్ని కోల్పోరని స్పష్టం చేశారు. ప్రస్తుతం గ్రామంలో సర్వే నంబర్ల విషయంలో ఉన్న గందరగోళం పూర్తిగా తొలగిపోతుందని, అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, సర్వేయర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండపల్లి మండలంలో పూర్వ ప్రాథమిక విద్య విస్తరణకు మరో ముందడుగు

## - మరో 4 పూర్వ ప్రాథమిక విద్య కు అనుమతులు లభించినట్లు ఎంఈఓ వెల్లడి

ఎండపల్లి, జూన్ 02 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లో మరో 4 పూర్వ ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యం తో జిల్లా విద్యాశాఖ అధికారి సహకారం తో 2026-27 విద్యా సంవత్సరానికి మరో నాలుగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక స్థాయి తరగతుల నిర్వహణకు అనుమతులు లభించినట్లు మండల విద్యాశాఖ అధికారి సముద్రాల హరికృష్ణ తెలిపారు. ఇప్పటికే గత విద్యా సంవత్సరం లో కొత్తపేట, గుల్లకోట, పాత గూడూర్, పడకల్ గ్రామాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు విజయవంతంగా నిర్వహించ బడుతున్నాయి. తాజాగా మరో 4 ఎండపల్లి, కొండాపూర్, అంబారిపేట, ఉండేడ గ్రామాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కూడా ఈ తరగతుల నిర్వహణకు పూర్తి స్థాయి అనుమతులు లభించాయి. బోధకులుగా పనిచేయుటకు మహిళా అభ్యర్థులు దరఖాస్తుల చేసుకోగలరు బోధకులకు అర్హత ఇంటర్మీడియట్ లేదా పదవ తరగతి చదివి ఉండవలెను బోధకులకు గౌరవ వేతనం 8000 వేల రూపాయలు, ఆయాలకు అర్హతలు ఏడవ తరగతి చదివి ఉండవలెను ఆయాలకు గౌరవ వేతనం 6000 వేల రూపాయలు వీరికి వయసు 18 నుండి 44 సంవత్సరాల లోపు ఉండవలెను ఎండపల్లి, కొండాపూర్, అంబారి పేట, ఉండేడ గ్రామాలలోని మహిళల అభ్యర్థులు అప్లై చేసుకోగలరని మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ తెలిపారు. దీంతో మండలం లోని




మొత్తం ఎనిమిది గ్రామాల్లో పూర్వ ప్రాథమిక విద్య అందు బాటులోకి రానుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చేరే పూర్వ ప్రాథమిక విద్యార్థులకు ప్రభుత్వం పలు సౌకర్యాలను ఉచితంగా అందించ నుంది. రెండు జతల యూనిఫారాలు, పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, షూస్, పిల్లలకు అనుకూలమైన ఫర్నిచర్, రంగు రంగుల తరగతి గదులు, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి అన్ని వసతులు కల్పించబడతాయి. అలాగే విద్యాబోధన కోసం అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఆయాలను కూడా ప్రభుత్వం నియమించనుంది. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని తమ చిన్నారులను సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వ విద్యాభివృద్ధికి, మండల విద్యా పురోగతికి సహకరించాల ని మండల విద్యాశాఖ అధికారి సముద్రాల హరికృష్ణ విజ్ఞప్తి చేశారు.

## మృతి చెందిన జీపీ వర్కర్ రాజమ్మ కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం అందించిన సర్పంచ్ బండి స్వామి, కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి

మల్హర్, జూన్ 02 ప్రజాకలం ప్రతినిధి... మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు ఇందారపు చిన్న రాజయ్య సోమవారం వడదెబ్బతో అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే. కాగ మంగళవారం



తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, జీపీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సర్పంచ్ తన వ్యక్తిగతంగా రూ 5,000 నగదు అందజేయగా కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి క్వింటాల్ బియ్యం, నిత్యవసర సరుకులను అందజేసి అండగా నిలిచి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, ఇందారపు సారయ్య, తిర్రి అశోక్ గౌడ్ , కామ బాబు, పమ్మిడి నిరంజన్ రావు, చల్ల మహేందర్, కారోబార్ హజ్మత్ అలీ, పైడాకుల సమ్మయ్య, కొత్త గొల్ల రాజయ్య, మేనం రాకేష్, రామిడి శ్రీనివాస్, చోటే, గాండ్ల రమేష్, తమ్మిశెట్టి లింగమయ్య, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంఈఓ జి. సురేష్

గద్వాల ప్రతినిధి జూన్ 2 (ప్రజా కలం న్యూస్)

జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్దకల్ మండల విద్యాశాఖ అధికారి జి. సురేష్ మండల వనరుల కేంద్రం మల్దకల్ నందు, అలాగే పి యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మంది అమరవీరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం విద్య, వ్యవసాయం, వైద్యం, మౌలిక సదుపాయాలు తదితర రంగాల్లో తెలంగాణ విశేష అభివృద్ధిని సాధించిందని అన్నారు. విద్యార్థులు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలే మీ పిల్లల భవితకు పునాది అని, మీ పిల్లల సర్వతోముఖాభివృద్ధి కొరకు ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రీ ప్రైమరీ(నర్సరీ, ఎల్‌కేజీ తరగతులను ఈ విద్యా సంవత్సరం నుంచి మల్దకల్, బిజ్వారం, మద్దెలబండ, పాల్వాయి పాఠశాల యందు ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, మండల ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




## సుగంధి పాత్రలో కనుకుల రాకేష్ అద్భుత నటన

### జిల్లా స్థాయి రామాయణ పోటీల్లో ప్రథమ స్థానంతో ఘనత



మల్హర్, జూన్ 02 ప్రజాకలం ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి రామాయణ పోటీల్లో మల్హర్ రావు మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన కనుకుల రాకేష్ సుగంధి పాత్రకు ఎంపికయ్యాడు. మే 25 నుండి 31 వరకు జరిగిన ఈ రామాయణ నాటక ప్రదర్శనలను భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య - లలిత దంపతులు తమ సొంత ఖర్చు రూ. 3 లక్షలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ నాటక ప్రదర్శనలు గురువులు కట్టెకోల అశోక్ కుమార్ యాదవ్, కొత్తపెల్లి రాజయ్యల పర్యవేక్షణలో జరగగా, దుర్గం శ్యామ్ ముందుండి పనులన్నీ పూర్తి చేశాడు. ఈ పోటీలలో సుగంధి వేషధారణతో అద్భుతంగా నటించిన కనుకుల రాకేష్ జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించి అందరి మనసులు దోచుకున్నాడు. విజేతగా నిలిచిన రాకేష్ దంపతులను మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్యతో పాటు తాడిచెర్ల మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఘనంగా అభినందించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

( వరంగల్/ పర్వతగిరి ) జూన్ 02, ప్రజాకలం ప్రతినిధి. మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పర్వతగిరి పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వతగిరి గ్రామ సర్పంచ్ చీదురు శంకర్ హాజరై తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన కొరకు మనందరం కృషి చేయాల్సిన అవసరం ఉందని, అందుకు సమాజానికి దిక్సూచి లైన పాఠశాల ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యత తీసుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. నవీన్ కుమార్ మాట్లాడుతూ, పేద ప్రజల ఆశయ సాధనకై ప్రభుత్వ పాఠశాలలు బాధ్యత తీసుకొని పనిచేస్తాయని అందుకు ప్రజలు సహకరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ, మండల కేంద్రంలోని రాజకీయవేత్తలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అది మనందరి బాధ్యత అని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శ్రీధర్, పరశురాములు, శాంతి కిరణ్, ఏ. మనోహర్, డాక్టర్ ఎం భాస్కర్, ఏం. మౌనిక, శ్వేత, బైరి తిరుపతి, ఎస్ వెంకన్న, డి. రవి కుమార్, డాక్టర్ ఎం. రాజలక్ష్మి, ఐ.రమేష్ బాబు, ప్రశాంత్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహించిన కొయ్యురు సర్పంచ్ కొండ రాజమ్మ, ఉప సర్పంచ్ సవేందర్, పాలకవర్గం



మల్హార్, జూన్ 02 ప్రజాకలం ప్రతినిధి తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కొయ్యూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యూరు గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ తొ పాటు వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. గ్రామ ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మల్హార్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



మల్హార్, జూన్ 02 ప్రజాకలం ప్రతినిధి... కాంగ్రెస్ పార్టీ తాడిచెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి, అమరవీరుల త్యాగాలను కొనియాడుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాలహల్ రావు, సర్పంచ్ బండి స్వామి, ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ మల్కా సూర్య ప్రకాష్ రావు, వార్డు సభ్యులు తిర్రి అశోక్ గౌడ్, ఇందారపు సారయ్య, వొన్న తిరుపతిరావు, నిరంజన్ రావు, మంథని మార్కెట్ డైరెక్టర్ పన్నాల ఓదెలు, నాయకులు ఇందారపు చంద్రయ్య, ఇందారపు సారయ్య, సమ్మయ్య, బూడిద రాజసమ్మయ్య, భీర్నేని మహేశ్వరి, దుర్గాప్రసాద్, కొలుగూరి సంపత్, బూడిద సురేష్, ఇందారపు మొగిలి, పల్లేర్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ వితరణ చేసిన లయన్స్ క్లబ్




గొల్లపల్లి, జూన్ 02 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండల కేంద్రంలోని స్థానికి గ్రామ పంచాయతీకి గొల్లపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం బాడీ ఫ్రీజర్ ను జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బాడీ ఫ్రీజర్ ను గడ్డం సుశీల డాక్టర్ జగన్మోహన్ రెడ్డిలు 70000 వేల రూపాయలు ఆర్థిక సాయంతో లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సింహరాజు కోదండరాం కొనుగోలు చేసి లయన్స్ క్లబ్ కు అందించగా దానిని ప్రజల అవసరాల కోసం వినియోగించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు లైన్స్ క్లబ్ సేవలు విస్తరించాలని లక్ష్యంతో స్థానిక మండలంలో రెండు సంవత్సరాల క్రితం క్లబ్ ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నామని క్లబ్ ద్వారా 150 మందికి కంటి ఆపరేషన్లు తదితర సేవలు చేస్తూ గొల్లపల్లి క్లబ్ ప్రజల మన్ననలను పొందుతున్నారని అన్నారు. క్లబ్ సేవలను మరింత విస్తరించడానికి క్లబ్బులో సామాజిక సేవకుల సంఖ్య పెరిగి సేవలను మరింత విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, సభ్యులు సురేష్ సత్యనారాయణ మారం రాజశేఖర్ చాడ వెంకటరమణ ఉప సర్పంచ్ బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు లింగారెడ్డి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజల కలలు సాకారం కాలేదు, డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యం- తిరుపతి

కంటోన్మెంట్: జూన్ 2: ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రము సిద్ధించి 12 ఏళ్ళు గడిచిన ప్రజలు ఆశించిన ఏ ఒక్క ఆశయం నహకారం కాలేదని బీజేపీ నేత తిరుపతి ఆరోపించారు. బోయిని పల్లి బీజేపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన జెండాను ఎగరవేశారు.



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో చిన్నమ్మ సుస్మా స్వరాజ్ కీలకం పాత్ర పోషించిరాని గుర్తు చేశారు. స్వరాష్ట్రము సిద్ధించిన తర్వాత అధికారం చేపట్టిన బీ ఆర్ ఎస్, తాజాగా అధికారం లో ఉన్న కాంగ్రెస్ హయాంలో ప్రజలకు ఒరిగింది ఎం లేదని ఆరోపించారు. కానీ తెలంగాణ లో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తే అన్ని విధాలుగా అభివృద్ధి సాధ్యం అవుతూడని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులకు నివాళ్లు అర్పించారు. మోడీ సర్కార్ వస్తే టీజీ ప్రజా ఆకాంక్షలు నెరవేరతాయన్నారు.

బీజేపీ అధికారం లోకి వచ్చే వరకు పార్టీ కోసం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ నేతలు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - అమరవీరుల ఆశయాలు-బంగారు తెలంగాణ సాధన నాణ్యమైన విద్యతోనే సాధ్యం

ఎండపల్లి, జూన్ 02 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరు రాజిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వ హించారు. అమరవీరుల ఆశయాలు నెర వేరాలన్న బంగారు తెలంగాణ సాధన జరగాలన్న అది కేవలం నాణ్యమైన కామన్ స్కూల్ విధానం ద్వారా మాత్రమే సాధ్యమని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుల్లకోట ప్రధానోపాధ్యా యులు చందూరి రాజిరెడ్డి తెలిపారు. మంగళవారం రోజున ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుల్లకోటలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు, ఉన్నత వర్గాలకు వేరు వేరు పాఠశాలలు కాకుండా కామన్ స్కూల్ విధానం ద్వారా నాణ్యమైన విద్య బోధన జరిగిన రోజున బంగారు తెలంగాణ గా రూపు దిద్దుకుంటుందని అమరవీరులు కలలు కన్న నవ తెలంగాణ నిర్మి తం అవుతుందని చందూరి రాజిరెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి విద్యార్థులను క్రమ శిక్షణ విలువలు సంస్కారం తో కూడిన విద్య పొందాలని ఉచిత పాఠ్య పుస్తకాలు ఈ విద్య



సంవత్సరం నుండి అల్పాహారం అందించడం తో పాటు పోషక విలువలు కలిగిన మధ్యాహ్న భోజనం ఉచిత యూనిఫామ్ పలు రకాల విద్యా సంబంధమైన వస్తువులను కూడా ప్రభుత్వం అందించ బోతుందని విద్యా వ్యాపారాన్ని అరికట్టాలంటే ప్రభుత్వ పాఠశాల లపై సమాజం దృష్టి సారించాలని కోరారు. ఈనాటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, మాలతి, ప్రశాంత్, నరేష్ కుమార్, కృష్ణారెడ్డి, శ్రీలత, శిరీష, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ బాధ్యులు లావణ్య తదితరులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి తెలిపారు.

# నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారమైన రోజు

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### పటాన్చెరులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.. అమరవీరులకు ఘన నివాళి..

పటాన్ చేరు జూన్ 2 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్చెరు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని... పటాన్చెరు డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి సమీపంలో గల తెలంగాణ అమరవీరుల స్తూపానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.

అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కెసిఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు మలిదశ ప్రత్యేక తెలంగాణఉద్యమం చేపట్టి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలు సాకారం చేశారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి



నేటి వరకు పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమ రంగాలలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.

# గీతంలో వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

### ఉత్సాహంగా పాల్గొంటున్న అధ్యాపకులు, సిబ్బంది పిల్లలు క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహణ



పటాన్ చేరు జూన్ 2 (ప్రజా కలం) ప్రతినిధి

ఉద్యోగుల సంపూర్ణ అభివృద్ధి, శ్రేయస్సు పట్ల తన నిబద్ధతలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదులోని క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్, అధ్యాపకులు, సిబ్బంది పిల్లల కోసం వేసవి క్రీడా శిబిరాన్ని ప్రారంభించింది. వేసవి సెలవులలో వారికి క్రమబద్ధమైన క్రీడా శిక్షణను అందించడమే లక్ష్యంగా దీనిని ఆరు నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం రూపొందించారు ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన క్యాంపస్ కోచ్ ల మార్గదర్శనంలో టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, ఫుట్ బాల్, క్రికెట్ లో శిక్షణను అందిస్తున్నారు. క్రమం తప్పని శిక్షణా తరగతుల ద్వారా, ఇందులో పాల్గొనేవారు జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, పట్టుదల, క్రీడాస్ఫూర్తి వంటి విలువలను అలవరచుకుంటూ, ప్రాథమిక క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని పొందుతారు. శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ద్వారా యువ మనస్సులను తీర్చిదిద్దడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయి. చిన్న వయస్సులోనే పిల్లలకు క్రీడలను పరిచయం చేయడం ద్వారా, గీతం హైదరాబాద్ ప్రాథమిక స్థాయిలో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడానికి, క్రమశిక్షణను అలవర్చడానికి ప్రయత్నిస్తోంది. క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ నేతృత్వంలోని ఈ చొరవ, చైతన్యవంతమైన, సమ్మిళిత క్యాంపస్ పర్యావరణ వ్యవస్థను సృష్టించడంపై గీతం యొక్క నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తుంది.

ఉద్యోగులకు, వారి కుటుంబాలకు అర్థవంతమైన భాగస్వామ్య అవకాశాలను కల్పించడం ద్వారా 'గొప్ప ప్రదేశంలో తాము పనిచేస్తున్నాం' అనే సంస్కృతిని పెంపొందించాలనే సంస్థ యొక్క విస్తృత మానవ వనరుల దార్శనికతకు అనుగుణంగా దీనిని రూపొందించారు ఈ కార్యక్రమం గురించి క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ అధికారులు మాట్లాడుతూ, ఈ శిబిరం కేవలం క్రీడా శిక్షణకు మాత్రమే పరిమితం కాదని, ఇది చిరస్మరణీయ అనుభవాలకు వేదికగా నిలవడం, చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడం, గీతం కుటుంబాల మధ్య సామూహిక భావవను బలోపేతం చేయడం వంటి వాటికి సంబంధించినదని వివరించారు తరగతి గదులు, కార్యాలయాలకు అతీతంగా అభ్యసనం, అభివృద్ధి విస్తరించి, వ్యక్తులు, కుటుంబాల సంపూర్ణ ఎదుగుదలకు, శ్రేయస్సుకు దోహదపడతాయన్న గీతం హైదరాబాద్ నమ్మకాన్ని ఈ వేసవి క్రీడా శిబిరం మరింత బలపరుస్తోంది.

# అమరుల త్యాగం మరువలేము- బండి రమేష్

### ప్రజా పాలనలో అనేక సంక్షేమ పథకాలు,

కంటోన్మెంట్: జూన్ 2: ప్రజా కలం ప్రతినిధి

ప్రజల సంక్షేమం కోసం ప్రజా పాలనలో అనేక పథకాలు ప్రవేశ పెట్టినట్లు కాంగ్రెస్ నేత కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ స్పష్టం చేశారు. బోయిని పల్లి డివిజన్ హస్మత్ పేట్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఎగరవేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తుండన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు కోసం బోనస్ అందిస్తుందని తెలిపారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం వంటి పథకాలుఅమలు



చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకల్లో స్థానిక కాంగ్రెస్ నేతలు యాదగిరి, అశోక్, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## రాయపోల్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ బహిరంగ సభ కరపత్ర ఆవిష్కరణ.

సిద్ధిపేట ప్రజాకలం జూన్ 02.

సామాజిక న్యాయం -- రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా, "ఎవరి కులం ఎంతో.. వారికంత వాటా..!" అనే నినాదంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 5న సాయంత్రం 4 గంటలకు సిద్ధిపేట ప్రభుత్వ బాలుర హైస్కూల్ మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు గూని నందు మాట్లాడుతూ, రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వారి జనాభా నిష్పత్తి మేరకు అన్ని రంగాల్లో సమాన వాటా, అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం సాధన కోసం నిర్వహిస్తున్న ఈ సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. జూన్ 5న సిద్ధిపేటలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ మైదానం (సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాంగణం)లో జరిగే ఈ బహిరంగ సభకు బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల నాయకులు గూని నందు, వార్డు సభ్యులు యాదగిరి, నర్సింలు, కనకయ్య, భాస్కర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానేత హరీష్‌రావుకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గోలి సంతోష్

గజ్వేల్:02 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ మాజీ మంత్రి



తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని,ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి ఆయనకు శాలువా కప్పి,జ్ఞాపికను అందజేసి ఘనంగా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు నిఖార్సయిన ప్రజా నాయకుడని కొనియాడారు. హరీష్ రావు అలుపెరుగని శ్రామికుడు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతూ,వారి సమస్యల పరిష్కారం కోసం శ్రమించే గొప్ప నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తి అని, భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కాముని మురళి,బిఆర్ఎస్ నాయకులు కప్ప పోచయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి, ఆత్మగౌరవాన్ని కాపాడేది బీఆర్ఎస్-ముద్దం నర్సింహా యాదవ్

కంటోన్మెంట్: జూన్ 2: ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ జాతీయ జెండా, ఇటు పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోట్లాది ప్రజల ఆకాంక్షలు, అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ నాయకత్వం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులు, మహిళలు, విద్యార్థులు, పేదల సంక్షేమం కోసం అనేక చారిత్రాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి, ఆత్మగౌరవాన్ని కాపాడగల శక్తి ఒక్క బీఆర్ఎస్‌కే ఉందని, రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. అమరవీరుల ఆశయాల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎట్టకేలకు లింగంపల్లి కుర్దు, అడివి లింగాల బ్రిడ్జిల

## - పునర్ నిర్మాణానికి రూ. 8.50 కోట్ల నిధులు మంజూరు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 2 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్రంగా





దెబ్బతిన్న లింగంపేట మండలంలోని లింగంపల్లి ఖుర్ద్ హై లెవల్ బ్రిడ్జి, ఎల్లారెడ్డి మండలంలోని అడివిలింగాల్ హై లెవల్ బ్రిడ్జి పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ. 8.50 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఇందులో లింగంపల్లి ఖుర్ద్ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 4.00 కోట్లు, అడివిలింగాల్ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 4.50 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ రెండు బ్రిడ్జిలు గత ఏడాది వచ్చిన భారీ వరదలతో తీవ్రంగా దెబ్బతిని ప్రజల రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వెంటనే సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించి, ప్రభుత్వ ఉన్నతాధికారులు, మంత్రులతో పలు మార్లు సమావేశమై నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపించారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - రెపరెపలాడిన మువ్వన్నెల జాతీయ పతాకం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 2 ప్రజా కలం : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పద్మ శ్రీకాంత్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం కౌన్సిలర్లు అధికారులతో కలిసి జాతీయ గీతాన్ని, తెలంగాణ గేయాన్ని సైతం ఆలపించారు. చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి దిశలో పరుగులు పెడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలు వారికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. ముఖ్యంగా నిరుపేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇళ్ల రూపంలో నెరవేరుస్తున్నారని కొనియాడారు. ఎల్లారెడ్డి సొసైటీ కార్యాలయంలో చైర్మన్ ఏగుల నర్సింలు డైరెక్టర్లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రేమ్ కుమార్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ ప్రభాకర్, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్లో సిఐ రాజిరెడ్డి, కాంగ్రెస్, బిజెపి , బిఆర్ఎస్ పార్టీల నేతలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ మత్తమాల భాగ్యవతి, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, కమిషనర్ జగ్జీవన్, మేనేజర్ వాసంతి, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# చింతల్ బిపిఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) చింతల్ వెంకటేశ్వరనగర్ లోని బి.పి.ఎస్. ఒలింపియాడ్ పాఠశాలలో మంగళవారం పాఠశాల ఛైర్మన్ టీ.కోటిరెడ్డి ఆధ్వర్యంలో బంగారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల చైర్మన్ కోటిరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి జాతీయ గీతాన్ని, తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈనేపథ్యంలో 11 వసంతాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంలో అమరుల త్యాగాలు, తెలంగాణ కవుల, రచయితల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిపిఎస్ ఒలంపియాడ్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ అనురాధ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రాహుల్, రేవంత్ రెడ్డిలే బీసీలకు న్యాయం చేస్తున్నారు

## - ప్రెస్ మీట్ లో బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 2 ప్రజా కలం :** అగ్ర కులాలకు చెందిన వారైనప్పటికీ కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలు బీసీలకు న్యాయం చేస్తున్నారని బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి.హన్మంత్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా కు విచ్చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...దేశానికి మూడు సార్లు నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారని, ఆయన బీసీ అయి కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. తమ పార్టీకి చెందిన అగ్ర కులాల నేతలైన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లు ఇద్దరు బీసీల గురించి ఆలోచిస్తున్నారని వీహెచ్ తెలిపారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ 4500 కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. పాదయాత్రలో ఎస్సీ, ఎస్టీల కన్నా బీసీలు ఎక్కువగా ఉన్నారని, బీసీలు తీవ్రంగా నష్టపోతున్నారని గమనించారని చెప్పారు. అందుకే బీసీల లెక్క తేల్చాలని నిర్ణయించారని, దేశవ్యాప్తంగా కులగణన జరగాలని పట్టుబట్టారని వివరించారు.

జనాభా ప్రాతిపదికన బీసీలకు న్యాయం జరగాలని కోరడంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జనగణన చేపట్టడానికి నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. అయితే జనగణనలో కులగణన వద్దని మెలిక పెట్టిందని ఆరోపించారు. కులగణన చేపడితే బీసీల లెక్క తేలుతుందని, ఈ విషయమై కోర్టుకు వెళ్తే కులగణన చేయాల్సిందేనని తీర్పు ఇచ్చిందని తెలిపారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశంలో కులగణన చేయాలని నిర్ణయించి రూ. 150 కోట్లు కేటాయించారని ఆయన వెల్లడించారు. అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవ ఆమోదం పొందాక ఫైల్?ను గవర్నర్‌కు పంపారని చెప్పారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు వార్డుల్లో బోరు బావుల తవ్వకం మోటార్ల బిగింపు

## - నీటి సమస్యకు పరిష్కారంతో హర్షం వ్యక్తం చేసిన ప్రజలు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 2 ప్రజా కలం : ఎల్లారెడ్డి మున్సిపల్ పట్టణంలోని పలు వార్డులలో నీటి సమస్యకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి వల్ల పరిష్కారం లభించిందని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. పట్టణంలో ఆయా వార్డుల్లో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యపై స్థానిక ప్రజలు ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు కు విన్నవించగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత వార్డుల్లో నూతన బోరు బావులు తవ్వించి, మోటార్ల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. తాజాగా మంగళవారం నూతన బోరు మోటార్లను మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రారంభించారు. రెండో వార్డులోని పాత ప్రియ థియేటర్ ఏరియాలో గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానిక కౌన్సిలర్ మంచిర్యాల మహేశ్వరి విద్యాసాగర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి అదే రోజున బోరు తవ్వించడం జరిగింది. నేడు మోటారు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ బోరు మోటారును ప్రారంభించ డంతో రెండో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే 12వ వార్డులోని బీడీ కాలనీలో నూతనంగా తవ్వించిన బోరుకు మోటారు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో కాలనీ వాసులు ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు కు, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డీసీసీ ఉపాధ్యక్షులు మంచిర్యాల విద్యాసాగర్, వైస్ చైర్మన్ మత్తమాల భాగ్యవతి, 2 వ వార్డ్ కౌన్సిలర్ మంచిర్యాల మహేశ్వరి, 12 వ వార్డ్ కౌన్సిలర్ దశరథ్, ఇతర వార్డుల కౌన్సిలర్లు, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్, కో ఆప్షన్ మెంబర్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో 'ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు'

## - హాజరైన బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 2 ప్రజా కలం :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళ వారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళు లర్పించ డంతో పాటు, వివిధ సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగిన ప్రధాన వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన హనుమంతరావు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. అమరుల ఆశయాల సాధన ద్వారానే వారికి నిజమైన నివాళి అర్పించవచ్చన్నారు. కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతోందని అన్నారు. పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి, అధికారులతో మాట్లాడారు.

పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతర్జాతీయ యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ. 50 వేల నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికలను అందజేశారు. అలాగే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తన క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పాటు

## మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు

భూదాన్ పోచంపల్లి, జూన్ 2, ( ప్రజా కలం )

పోచంపల్లి పురపాలక, మండల వ్యాప్తంగా మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ జెండాను ఆవిష్కరించారు,

పోచంపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ పోచంపల్లిలో చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సీత వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించగా, కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షుడు లవకుమార్ జెండాను ఆవిష్కరించారు. అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ సాధించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ నాగేశ్వరరావు, సూపరింటెండెంట్ సత్యనారాయణ రెడ్డి, ఆర్ ఐ





వెంకట్ రెడ్డి, మున్సిపల్ సీనియర్ మేనేజర్ నిర్మల మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామ పంచాయ తీలో పరిశుద్ధ సిబ్బందికి గ్లౌజులు శానిటేషన్ సామాగ్రిని పంపిణీ చేశారు.



# మాచాపూర్ పిపిసిని తనిఖీ చేసిన జిల్లా అధికారులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 2 ప్రజా కలం : ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం డి సి ఎస్ ఓ వెంకటేశ్వర్లు, డిఎం శ్రీకాంత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు సెంటర్లో వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఇన్చార్జిని అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని వారు ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లారీలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఆయన వెంట ఐకెపి ఎపిఎం రామనారాయణ గౌడ్, డిటి సురేష్, సీసీలు దత్తు, నారాయణ, నజీర్, రమేష్ ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమ ఆశయాలు ప్రజలకు దక్కలేదు

## :సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



ప్రజాకలం/జగద్గిరిగుట్ట (ప్రతినిధి).

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ మరియు షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం రాష్ట్రంలోని ప్రజలంతా తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటే రాష్ట్రమొచ్చినాక కేవలం కొంతమంది మాత్రమే లబ్ధి పొందారని కోట్లాదిమంది ప్రజానీకం ఇంకా కష్టాల్లోనే ఉన్నారని అన్నారు. నీళ్లు, నిధులు,నియామకాలు అనే నినాదం తో కొనసాగిన తెలంగాణ ఉద్యమం ఆనాడు విద్యార్థులు మరియు కార్మిక లోకమంతా స్వచ్ఛందంగా నిరవధిక సమ్మెలో పాల్గొని అరెస్టులకు, జైలుకు వెనకాడక పోరాటం చేస్తే నేడు ఆ ఉద్యమకారులను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా కేవలం హామీలకు మాత్రమే పరిమితమైందని,ఏ బూర్జువా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రజలకు ఎలాంటి లాభం జరగదని ఎందుకంటె ఆయా రాజకీయ పార్టీలో వ్యాపారులు, దోపిడిదారులు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడమే కారణమని కావున నిత్యం ప్రజల కోసం పోరాటం చేసే కమ్యూనిస్టులను ఎన్నుకుంటే ప్రజల సమస్యలు తిరుతాయని అన్నారు. దానికి నిదర్శనమే మొన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు పెంపు అని దానికోసం ఇప్పుడున్న ఏకైక కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యే కోణంనేని సాంబశివరావు నిత్యం అసెంబ్లీలో మాట్లాడడమే కారణమని కానీ బి ఆర్ ఎస్, బిజెపి, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఎవరు కార్మికుల జీతభత్యాల గురించి మాట్లాడకుండా రాజకీయం చేశారని దీన్ని గమనించిన ప్రజలు రానున్న రోజుల్లో కమ్యూనిస్టు పార్టీ నాయకులను శాసనసభ మరియు పార్లమెంట్ లకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు రాములు జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరసింహారెడ్డి ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, కోశాధికారి సదానంద్ శాఖ కార్యదర్శి సహదేవ రెడ్డి, బక్కరి మల్లేష్, ముసలయ్య, సిపిఐ నాయకులు రవి, సామెల్, వెంకటేష్, భీమేష్, ఇమామ్, యాదగిరి, ఆశయ, శేఖర్, సత్తిరెడ్డి ,ప్రసాద్ నాయక్ ప్రవీణ్, నవీన్, నర్సిరెడ్డి పాటు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

### : కోలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యమని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతినగర్, ఉషోదయ కాలనీ, గాజులరామారం, గాంధీనగర్‌లలో నిర్వహించిన పలు జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, జేమ్స్, మేకల ఎల్లయ్య, యువ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ తెలంగాణ అవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం

### సోనియాగాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారు.

### జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా టీజీఐఐసి చైర్ పర్సన్, సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి జూన్ 02 (ప్రజా కలం):

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్, డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి ఆమె సంబరాల్లో పాల్గొన్నారు



జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయంలో నిర్మలా జగ్గారెడ్డి పార్టీ ముఖ్య నేతలతో కలిసి జెండాను ఎగురవేశారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రజల దశాబ్దాల కల అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీనే సాకారం చేసిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా, నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జార్జ్, మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, కౌన్సిలర్ లు సంగీత మహేష్ ,రమేష్, వంశీ, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**-సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పాలన మంత్రి దామోదర రాజనర్సింహా**

**-హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**-అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం**

**-స్వయం సహాయక సంఘాలకు రూ.69.19 కోట్ల రుణాల పంపిణీ**



సంగారెడ్డి ప్రతినిధి జూన్ 02( ప్రజా కలం):

తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలు, జిల్లాలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి దామోదర రాజనర్సింహా, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి లు ఘనంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, ఆయా శాఖల కార్యక్రమాలు, సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం నలుగురు దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. 768 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ. 69.19 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. అలాగే ట్రాన్స్‌జెండర్‌లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. పీఎం శ్రీ పాఠశాలల్లో నిర్వహించిన వేసవి శిబిరాలలో విశిష్ట సేవలు అందించిన ప్రధానో పాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లాలో వేగంగా ధాన్యం దిగుమతి

### - కలెక్టర్ హైమావతి.

సిద్ధిపేట ప్రజాకలం జూన్ 02.

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళికాబద్ధంగా గోదాంలు, స్థానిక రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. మంగళవారం కొండపాక ఆధునిక వ్యవసాయ మార్కెట్ గోదాం, కొమురవెల్లి మండలం లెనిన్‌నగర్‌లోని నందిని కాటన్ ఇండస్ట్రీస్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలలో ధాన్యం దిగుమతి ప్రక్రియను ఆమె పరిశీలించారు. కొండపాక, కొమురవెల్లి, చేర్యాల మండలాలకు సంబంధించిన ధాన్యాన్ని ఆయా ప్రాంతాల్లోనే దిగుమతి చేస్తున్నామని తెలిపారు. ఎక్కువ మంది కార్మికులను ఏర్పాటు చేసి, వేగంగా అన్‌లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ అకాల వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ధాన్యాన్ని గన్నీ సంచుల్లో నింపి టార్పాలిన్‌తో కప్పి భద్రపరచాలని రైతులకు సూచించారు. రెవెన్యూ, వ్యవసాయ మార్కెట్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కూకట్ పల్లి, జూన్ 02, ప్రజా కలం ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని బిఆర్ఎస్ పార్టీ డివిజన్ కార్యాలయం మాధవరం నగర్ కాలనీ నందు ఉద్యమకారులు మరియు స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి, ఆమరణ నిరాహార దీక్ష చేసి చావు నోట్లో తలపెట్టినందుకు మరియు ఎంతో మంది విద్యార్థులు, యువకులు ప్రాణత్యాగాలు చేసినందుకు కేంద్రంలో అప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఎన్నో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు చేసి దేశంలోనే తెలంగాణను నంబర్ వన్ గా చేసినటువంటి వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. కానీ తర్వాత వచ్చిన రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకి మాయమాటలు చెప్పి, బుటాకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, హామీలు అమలు చేయకుండా తెలంగాణ ప్రజలకి మళ్లీ పాత రోజులు గుర్తుకొచ్చే విధంగా చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య తదితర నాయకులు మరియు ఉద్యమ కారులు పాల్గొన్నారు.



## గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి.

### - ఎస్ఐఆర్‌పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

### - డిజాస్టర్ మేనేజ్‌మెంట్, వాటర్ లాగింగ్ నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

### - ప్రతి మండలం, మున్సిపాలిటీలో ప్రిపరేటరీ సమావేశాలు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

సంగారెడ్డి, ప్రతినిధి జూన్ 02 : (ప్రజా కలం ): ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక, గ్రామ-వార్డు సభల నిర్వహణ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సభల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపడుతున్న ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న పర్యావరణ వారోత్సవాలను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభల ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తామని తెలిపారు. అలాగే జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికను సమగ్రంగా రూపొందిస్తున్నట్లు చెప్పారు.

అనంతరం జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ప్రతి మండలం, మున్సిపాలిటీలో ముందస్తు సన్నాహక సమావేశాలు నిర్వహించి సభల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సభల్లో ఎస్ ఐ ఆర్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.

ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఏ పంటలు సాగు చేయాలి, ఆయిల్‌పామ్, ఉద్యానవన పంటలు, ఫార్మర్ రిజిస్ట్రీ, నానో యూరియా వినియోగం వంటి అంశాలను వివరించి అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.



రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికను రూపొందించాలని, వరదలు, భారీ వర్షాల సమయంలో సమస్యలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణాలు, గ్రామాల్లో వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు బాధ్యతాయుతంగా, సమన్వయంతో పనిచేసి గ్రామ, వార్డు సభలను ప్రజలకు ఉపయోగకరమైన వేదికలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, సబ్ కలెక్టర్ ఉమాహారతి, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



# జోహార్ తెలంగాణ అమరవీరులకు...

మేడిపల్లి జూన్ 2(ప్రజాకలం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా
స్వరాష్ట్ర స్వప్నం కోసం సమిధలైన అమవీరులను యాదిచేసుకోవడమంటే
అస్తిత్వాన్ని కాపాడుకోవడమే, ఆత్మగౌరవాన్ని నిలుపుకోవడమే,
వచ్చిన భౌగొళిక తెలంగాణలో అమరవీరుల ఆశయాలు
ఇంకా అసంపూర్ణంగానే ఉన్నాయి.
అభివృద్ధికి నోచుకోక
అసమర్ధ పాలకుల అమలు కానీ పథకాల ప్రకటనలతో ఆర్థిక సంక్షోభంతో కూరుకుపోయే పరిస్థితికి వచ్చింది.
బలోపేతం అవ్వాల్సిన విద్యావ్యవస్థ
బలహీన పడుతుంది.
ఆరోగ్య సదుపాయాలు సగటు పేద మనిషికి అందని ద్రాక్షే,
తెలంగాణ సంపద మొత్తం అతికొద్ది మందికి కాంట్రాక్టుల రూపంగా దోచిపెట్టిన తీరు,రైతుల పక్షపాతి కాకుండా రైతు పట్ల నిర్లక్ష్యం చూపుతున్న తీరు
సహజ వనరులన్నీ సామాన్య ప్రజల సంపద పెంచే విదంగా ఉండాల్సింది పోయి
అసహజ రీతిలో బడానేతలకి కట్టుబెడ్తున్నారు.
అతివిలువైన మానవ వనరులను
ముఖ్యంగా యువతను
ఎవడి స్వార్ధానికి వాడు
ఎవని పార్టీ అవసరాలకు వారు
యువత నైపుణ్యాన్ని దోచుకుని
తాత్కాలిక అవసరాలు తీరుస్తూ
కట్టుబానిసలుగా మార్చుకున్నారు
మేధోశక్తిని దోచుకున్నారు.
తెలంగాణ చైతన్యవంతమైన నేల,ఈ నేలపై మొలచిన గడ్డి పరకకూడా
యుద్ధభూమిలో ఆయుధమై నిలబడ్డది.
యువత కూడా అదే స్పూర్తితో
ముఖ్యంగా శ్రామిక, అణగారిన వర్గాల యువత రాజకీయ చైతన్యంతో
సామజిక బాధ్యతతో
అభివృద్ధి అంశాలమీద అవగాహన పెంచుకోకపోతే
సామజిక తెలంగాణ కోసం పాటుపడకపోతే
భవిష్యత్ తెలంగాణ నిర్మాణం అభివృద్ధి
తిరోగమనం అవ్వకపోదు.
ఏ ఆశయం కోసమైతే తెలంగాణ ఉద్యమ పోరాటంలో 1200 మంది అమరవీరులయ్యారో,ఏ లక్ష్యం కోసమైతే స్వరాష్ట్ర నినాదం బలపడ్డదో
పరాయి పాలనా అంతమవ్వాలని పంతం పట్టామో
అవ్వన్నీ సమాధి అయినట్లే. పాలకులది ఏముంది
ఆయా పార్టీ సిద్ధాంతాలకు, ఆయా పార్టీ అధికారం చేపట్టి
వారి సిద్ధాంతాలు అమలు చేసుకోవడమే తప్ప
అభివృద్ధి కాంక్షించి
అసమానతలని తొలిగించి
సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం సబ్బండ జాతుల రాజకీయ వాట కోసం
కుల మత బేధాలు లేకుండా
అన్ని రంగాల్లో
ముఖ్యంగా విద్యావ్యవస్థలో ఉపాధికల్పనలో
సహజ వనరులు నిస్వార్థంగా ఉపయోగించడంలో
ఆలోచన చేసి ప్రభుత్వాలు ఆచరణలో పెట్టాలి.
అప్పుడే తెలంగాణ అస్తిత్వానికి ఒక విలువ ఉంటుంది
తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం దక్కుతుంది.
స్వరాష్టం కోసం సమిధలైన అమరవీరుల ప్రాణాలకు విలువ దక్కుతుంది.
ఆ దిశగా అందరూ ఆలోచన చెయ్యాలి
సామజిక తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా అందరూ అడుగులువేయ్యాలి

**పంగ ప్రణయ్ మాదిగ**

**ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.**

# పీర్జాదిగూడలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**



మేడిపల్లి జూన్ 2(ప్రజాకలం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో అమరవీరుల స్తూపం,తెలంగాణ తల్లి విగ్రహాల వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలిముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నాయకత్వాన్ని గుర్తు చేసుకుంటూ తెలంగాణ ఆవిర్భావం వెనుక ఉన్న ఉద్యమ చరిత్రను కొనియాడారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అనేది కోట్లాది ప్రజల కల.ఆ కలను సాకారం చేయడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన ఉద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

"తెలంగాణ అనేది ఒక రాష్ట్రం మాత్రమే కాదు... అది త్యాగాల ఫలితం, ఆత్మగౌరవానికి ప్రతీక. అమరవీరుల ఆశయాలు, కేసీఆర్ చూపిన దిశే తెలంగాణ భవిష్యత్తుకు మార్గదర్శకం."తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన కేసీఆర్ చూపిన మార్గంలో రాష్ట్ర హక్కులు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు నిర్మల,జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు,ఆకుల మధుకర్,శ్యామల శ్రీనివాస్,జిలాని పాషా,మల్లం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వలిగొండ జూన్ 2 ప్రజాకలం:మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆరు దశాబ్దాల పాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ నేడు అభివృద్ధి దూసుకుపోతోందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో రాష్ట్రం అభివృద్ధికి చిరునామాగా మారిందని తెలిపారు.భారతదేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రవేశ పెట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైళ్ళ రాజవర్ధన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి,జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్,పలుసం రమేష్, కొమిరెళ్ళి సంజీవ రెడ్డి, దేగల పాండు,పలుసం రాజు,శాంతి కుమార్,సత్యనారాయణ, ఆవుల నరసింహ, గోపి,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కళాకారుడు చింతకుంట్ల అనిల్ (సింగర్, డపిస్ట్) కి సన్మానం

కూకట్ పల్లి, జూన్ 02, ప్రజా కలం ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ సీనియర్ సిటిజన్ పార్క్ వద్ద తెలంగాణ కళాకారుడు చింతకుంట్ల అనిల్ (సింగర్, డపిస్ట్) తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు ఆట, పాటలతో తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ, అనేక ప్రజా ఉ ద్యమాలలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు సిహెచ్ వెంకట రామారావు, అంజిబాబు ఫౌండేషన్ ఫౌండర్ అండ్ సీఈవో నాగుల ఆంజనేయులు (అంజిబాబు) ఆధ్వర్యంలో పూల మొక్కను అందజేసి ఘనంగా శాలువాతో సత్కరించారు.





# బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వలిగొండ జూన్ 2 ప్రజాకలం:వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు శ్రీ బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ""సర్ ""పైన భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో పార్టీ బిఎల్ఏ ల సమావేశ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఏలే చంద్రశేఖర్ పాల్గొని, మాట్లాడుతూ "సర్" కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు విధిగా పాల్గొని,స్థానికత ఆధారంగా ఓటర్లను గుర్తించి సంబంధిత అధికారికి తెలియజేయాలని,సర్ సర్వే పారదర్శకంగా పార్టీలకు అతీతంగా నిర్వహించాలని సూచన చేశారు.సర్"అసెంబ్లీ కో కన్వీనర్ శ్రీ రాచకొండ కృష్ణ మాట్లాడుతూ పార్టీ నియమించిన పోలింగ్ ఏజెంట్లు గ్రామాల్లో జరిగే సర్ సర్వే పైన కూలంకషంగా తెలిసి అధికారులకు సహకరిస్తూ,మరణించిన వారివి,వివాహం చేసుకొని వెళ్లిపోయిన వారిని,రెండు ఓట్లు ఉన్నవారివి లేకుండా చూడాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష,మంద నరసింహ,బొడిగె ఆనంద్, పద్మారెడ్డి,రామనర్సు,మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి,పాక పుల్లయ్య,వెంకటేశం,మండల ప్రధాన కార్యదర్శులు లోడే లింగస్వామి గౌడ్,గంగ దారి దయాకర్,మందుల నాగరాజు,మందడి రంజిత్ రెడ్డి,ఎదురుగట్ల వెంకటేశం, సందీప్ రెడ్డి,వార్డ్ మెంబర్లు అరుణ్,మాధవి,ఏసీ మోర్చా మండల అధ్యక్షుడు నరసింహ,పార్టీ వివిధ గ్రామాల బిఎల్ఏలు నాగరాజు,వెంకటేశం, నరసింహ,శ్రీనివాస్,పార్టీ నాయకులు దయ్యాల వెంకటేశం,మహేష్,చిన్న మహేష్,మచ్చగిరి,పాండు రెడ్డి,శ్రీధరు,అంబరీష, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

సంగారెడ్డి, ప్రతినిధి జూన్ 02 (ప్రజా కలం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉ ద్యోగుల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు,ఆర్ డి ఓ,ఆయా శాఖల ఉ ద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ స్ఫూర్తి చాటిన జర్నలిస్టులు

**-వేములవాడలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**

**-టీయూడబ్ల్యూజే (హెచ్-143) ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.. అమరవీరులకు ఘన నివాళి.**

వేములవాడ, జూన్ 02 (ప్రజా కలం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఆధ్వర్యంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోరుట్ల బస్టాప్ నుంచి తిప్పాపూర్ మెయిన్ బస్టాండ్ మీదుగా అమరవీరుల స్తూపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న జర్నలిస్టులు "జోహార్ తెలంగాణ అమరవీరులకు జోహార్", "జై తెలంగాణ -- జై జై తెలంగాణ", "జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేస్తూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటిచెప్పారు,అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరువలేమన్నారు. వారి పోరాట ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రసూల్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, గౌరవ సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు దేవరాజ్, విష్ణు, క్యాషియర్ పంపరి నాగరాజు, సహాయ కార్యదర్శి ఫహద్, జిల్లా సభ్యుడు కంటాల విజయ్, ప్రచార కార్యదర్శి దెబ్బేటి ప్రవీణ్, శ్రీరామోజు వేణు షబ్బీర్, గంగాధర్, పండుగ స్వామి, సంటి రాజేందర్ ఆసిమ్, నవీన్ వరి



లక్ష్మీనారాయణ, రాము,ప్రసాద్, శ్రీకాంత్, బొడుసు రవి కుమార్, బూర్ల సందీప్, శ్రీధర్, సంతోష్,గడ్డం రవి, అజరొద్దీన్ ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్యాగాల తెలంగాణ ను అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరికి ఉంది

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో మాజీ మేయర్ అజయ్ యాదవ్

మేడిపల్లి జూన్ 2(ప్రజాకలం న్యూస్)

అనేకమంది వీరుల త్యాగాల ద్వారా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత తెలంగాణ పౌరులుగా మనందరిపై ఉందని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా మంగళవారం బోడుప్పల్ సర్కిల్ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అజయ్ యాదవ్ మాట్లాడుతూ నాలుగు కోట్ల మంది ప్రజల చిరకాల కళను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత తల్లి సోనియా గాంధికే దక్కుతుందని అన్నారు.గత పది సంవత్సరాల పాటు త్యాగాల ద్వారా సిద్ధించిన తెలంగాణను కేవలం ఒక కుటుంబ బోగాల కోసమే వాడుకున్నారని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారికి విలువ లేకుండా చేశారని వాపోయారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో ఉద్యమకారులకు పెద్దపీఠ వేశారని గుర్తు చేశారు.గడీల పాలనకే పరిమితమైన తెలంగాణను గ్రామాలకు తరలివచ్చేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలనకే దక్కుతుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత పౌరులుగా మనందరిపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్లు జక్క వెంకటరెడ్డి,అమర్ సింగ్,సామల బుచ్చిరెడ్డి,మాజీ డిప్యూటీ




మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, చీరాల నరసింహ, మద్ది యుగంధర్ రెడ్డి,హరిశంకర్ రెడ్డి, ఎంపల్ల అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు రవీందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జావిద్ ఖాన్ వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్ నిర్లక్ష్యంతో ఇద్దరు ప్రాణాలు బలి

**భూదాన్ పోచంపల్లి జూన్ 2 ( ప్రజా కలం )**

రోడ్డుమీద నడుచుకుంటూ వెళ్తున్న ఇద్దరు కార్మికులను డ్రైవర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు బలికున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామ సమీపంలో శివగంగా అగ్రిగేట్స్ క్రషర్ మిల్ వద్ద విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. క్రషర్ మిల్‌కు చెందిన హిందూస్తాన్ లారీ యా07ఎ5191 డీజిల్ డ్రమ్‌లను క్వారీ ప్రాంతానికి తరలిస్తున్న సమయంలో రోడ్డు పై ప్రయాణిస్తున్న ఇద్దరూ జార్ఖండ్ రాష్ట్ర నికి చెందిన కార్మికులు నిరంజన్ వయసు 21 సంవత్సరాలు, సతీష్ కుమార్ 22 సంవత్సరాలు నడుచుకుంటూ వెళుతున్న వీరిద్దరిని డ్రైవర్ నిర్లక్ష్యంతో వారిని ఢీ కొట్టి పక్కన ఉన్న గుంతలో పడింది. గాయపడిన కార్మికులను చికిత్స నిమిత్తం వివిధ ఆసుపత్రులకు తరలించారు. అనంతరం చికిత్స పొందుతూ ఇద్దరు కార్మికులు మృతి చెందినట్లు సమాచారం తెలిపారు. సమాచారం అందుకున్న పోచంపల్లి పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, గాయపడిన వారి వాంగ్మూలాలు నమోదు చేసి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు, వాహనం సాంకేతిక పరిస్థితి, డ్రైవర్ నిర్లక్ష్యం, సంబంధిత యాజమాన్యం బాధ్యతలపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి అన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి

పటాన్ చేరు జూన్ 2 (ప్రజా కలం) ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీష్ రావు ని ఆయన నివాసంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి నియోజకవర్గ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు హరీష్ రావు జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో హరీష్ రావు కీలక పాత్ర పోషించారని, ముఖ్యంగా నీటిపారుదల, వైద్య ఆరోగ్య, రైతు సంక్షేమ రంగాల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఆదర్శ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేసే నాయకుడిగా హరీష్ రావు తెలంగాణ ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు రేపు తిరుపతి పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ముందస్తుగా ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్ జిన్నారం మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## అక్రమ మట్టిని తరలిస్తున్న వ్యక్తులు అరెస్టు

### -ఎస్సై భాస్కర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి జూన్ 2 ( ప్రజా కలం )

అక్రమ మట్టిని తరిస్తున్న ఎవరైనా ఉపేక్షించేది లేదని అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన శిక్షలు ఉంటాయని పోచంపల్లి ఎస్ ఐ భాస్కర్ రెడ్డి అన్నారు. వివరాలు భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామ సమీపంలో గత కొద్ది రోజుల నుండి అక్రమ మట్టి తరలిస్తురని వ్యక్తులను మంగళవారం ఉదయం అరెస్టు చేశారు.పక్క సమాచారంతో పోలీసు



బృందం తనిఖీలు నిర్వహించారు. దేశ్ముఖి గ్రామంలో సర్వే నంబర్ 648/9 ప్రాంతంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు మూడు లారీల ద్వారా తరలిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారంతో నలుగురు వ్యక్తులను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ప్రధాన నిందితుడిగా కన్నమోని శంకర్ తండ్రి కిష్టయ్య వయసు 31 సంవత్సరాలు దేశ్ముఖి గ్రామం మట్టిని తవ్వి విక్రయించడం ద్వారా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. అతని ఆదేశాల మేరకు లారీ నెంబర్లు TS07UN2823, TS07UK7847, TS07UK4750 లను నడుపుతున్న డ్రైవర్లు తంతరపల్లి కుమార్, ఒర్సు గిరి, దాసర్ల పరమేష్‌లు అక్రమ మట్టి రవాణాలో పాల్గొన్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితుల వద్ద నుండి మట్టితో లోడ్ చేయబడిన మూడు లారీలను వారి సమక్షంలో స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు.

## కొంపల్లి లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కొంపల్లి సర్కిల్-56 కార్యాలయ ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కొంపల్లి డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అమరవీరుల త్యాగాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.తిరుపతి, ఏఎంసీలు అల్లం రవికుమార్, సిహెచ్.వేణు, సిహెచ్. శ్రీనివాస్ గౌడ్, కొంపల్లి సర్కిల్‌కు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.








## మాజీ మంత్రి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు

### - గజ్వేల్-ప్రజ్ఞాపూర్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్

గజ్వేల్: 02 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో కలిసి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా



కలుసుకున్నారు. హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని వారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు నిరంతరం ప్రజాసేవలోనే గడుపుతారని కొనియాడారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా 'అన్న అంటే నేనున్నా' అంటూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు హరీష్ రావు అని,తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ,ఆ తర్వాత రాష్ట్ర అభివృద్ధిలోనూ ఆయన పాత్ర అత్యంత కీలకం అన్నారు.ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటూ,వారి గుండెల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న హరీష్ రావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని,భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.






Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ కృషి చిరస్మరణీయం

## - కళ్యాణ్కర్ నర్సింగరావు

గజ్వేల్:02 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా కలలు కన్న ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఎందరో ఉద్యమకారులు ప్రాణత్యాగాలు చేశారని,అనేక కేసులు ఎదుర్కొన్నారని కళ్యాణ్కర్ నర్సింగరావు అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని సకల జనులను ఏకం చేసి ముందుకు నడిపించిన



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదల, నాయకత్వం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని పేర్కొన్నారు. “తెలంగాణ వచ్చుడో… కేసీఆర్ సచ్చుడో” అనే నినాదంతో ప్రాణాలకు తెగించి ఉద్యమించిన కేసీఆర్ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు.తెలంగాణ పేరును అనేక మంది రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నప్పటికీ, కేసీఆర్ మాత్రం అచంచల సంకల్పంతో రాష్ట్రాన్ని సాధించి చూపారని కొనియాడారు.రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేళ్లపాటు రైతులు, నిరుద్యోగులు,పేద ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని తెలిపారు.నీళ్లు, నిధులు,నియామకాల లక్ష్యాలతో ఏర్పడిన తెలంగాణలో భారీ ప్రాజెక్టుల ద్వారా సాగునీటి సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉపాధి అవకాశాలను పెంచి రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.గత రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేస్తోందని, రైతులు,నిరుద్యోగులు,సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.ప్రజల ఆశలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఎన్ సి.సంతోష్, లక్ష్మాపూర్ తాజా మాజీ సర్పంచ్ కొలిచేలిమి స్వామి, బాకీ స్వామి, నవాజ్, కరీం,శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమంగా..టిసిఏ పోరాటం

## -ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## తెలంగాణ క్రీడాకారులకు అవకాశం వచ్చే వరకు పోరాటం

హైదరాబాద్, జూన్ 2:ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఏ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హరిత ప్లాజాలో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ విత్ స్టేక్‌హోల్డర్స్ సమావేశం నిర్వహించాగా,ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ, టీసీఏ పాట్రన్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌సీఏ కేవలం హైదరాబాద్‌కే పరిమితమై, తెలంగాణ జిల్లాల క్రికెట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కొద్దిమంది వ్యక్తుల స్వార్థ ప్రయోజనాల వల్లే గ్రామీణ యువ క్రీడాకారులు దశాబ్దాలుగా అవకాశాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. టిసిఏ ఆందోళన,న్యాయ పోరాటం తో పాటు బలమైన ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు.

బీసీసీఐ నుంచి టీసీఏకు అసోసియేట్ సభ్యత్వం లభిస్తే వేలాది మంది క్రీడాకారులకు జాతీయ స్థాయిలో అవకాశాలు లభిస్తాయని, దీని కోసం ఇతర పార్లమెంట్ సభ్యులతో కలిసి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమం ప్రారంభంలో టీసీఏ ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ఆవిర్భావం, గత దశాబ్ద కాలంలో సాధించిన ప్రగతిని వివరించారు. తెలంగాణ ఉద్యమ కారుడు విఠల్ మాట్లాడుతూ, క్రికెట్ పరిపాలనలోని అవినీతిపై సామాజిక మాధ్యమాలు,అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజా స్వామ్యబద్ధ ఆందోళనలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల నుండి వచ్చిన టిసిఏ మహిళా క్రికెటర్లు ఝాన్సీ, వినోదలు మాట్లాడుతూ, తాము ఎంతో కష్టపడి జాతీయ స్థాయిలో ఆడినా, కేవలం డబ్బులు ఇవ్వలేదనే కారణంతో హెచ్‌సీఏ తమను గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.హెచ్‌సీఏపై వెలుగుచూసిన అవినీతి,




అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ కార్యక్రమంలో టీసీఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు డా. పెసరు విజయచందర్ రెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ప్రేమేందర్ రెడ్డి, కపిలవాయి రవీందర్, డా. ప్రదీప్, తాళ్లపల్లి జయపాల్, మహేందర్ రెడ్డి, క్రికెట్ నిర్వాహకులు, మాజీ క్రీడాకారులు, మహిళా క్రికెటర్లు, జిల్లా ప్రతినిధులు, పలువురు మహిళా క్రికెటర్లు, వివిధ జిల్లాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది: వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్:02 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి,ఎమ్మెల్సీ యాదవరెడ్డితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గజ్వేల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. 1969లో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం అనేక రాజకీయ పరిణామాల కారణంగా ఫలించలేకపోయిందని,తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు 2001లో కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన ఉద్యమం అంచెలంచెలుగా ఉవ్వెత్తున ఎగసి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు దారితీసిందని అన్నారు. 14 సంవత్సరాల పాటు ఉద్యమాన్ని నడిపించి,



ఆమరణ నిరాహార దీక్షతో ఢిల్లీని తలవంచించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు.

రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం కేసీఆర్ నాయకత్వంలో కాళేశ్వరం, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయకసాగర్, దేవాదుల వంటి భారీ ప్రాజెక్టులు నిర్మించి ఎడారిగా ఉన్న తెలంగాణను సస్యశ్యామలంగా మార్చారని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి పథకాల ద్వారా రైతాంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేశారని పేర్కొన్నారు.అదేవిధంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, మిషన్ భగీరథ, గురుకుల విద్యాసంస్థలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు.పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాలతో గ్రామాలు,పట్టణాల రూపురేఖలు మార్చి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించిందని తెలిపారు.ఐటీ, ఫార్మా రంగాల్లో తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకుంటున్నారని అన్నారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, రైతులు, నిరుద్యోగులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, కొత్త ప్రాజెక్టుల నిర్మాణంలోనూ విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ, ఇతర రాజకీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయని, కానీ తెలంగాణ ప్రజలు చైతన్యవంతులై తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మేరా, మండల అధ్యక్షుడు బెండ మధు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ అమరావతి, మాజీ జెడ్పీటీసీ బొల్లారం ఎల్లయ్య, జాఫర్ ఖాన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి క్లాస్ మెంట్ గోనెమోని కుమార్ ని సన్మానించిన 1989 -90 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు

మహేశ్వరం, జూన్ 02,(ప్రజా కలం)

1989 -90 బ్యాచ్ పదవ తరగతి క్లాస్ మెంట్ గోనెమోని కుమార్ ని రావిరాల




ప్రభుత్వ పాఠశాల కు చెందిన పూర్వ విద్యార్థులు తన తోటి బ్యాచ్ క్లాస్ మెంట్ ఘన సన్మానం చేశారు. గోనెమోని కుమార్ అందరిని ఒకచోట మమ్మల్ని కల్పినందుకు కుమార్ ను ఎప్పటికీ మేము మరువలేము వారు ఎంతో సేవ చేశారు. మమ్మల్ని కలపడం మాకు చాలా ఆనందంగా సంతోషంగా ఉంది కుమార్ మా గుండెల్లో నిలిచిపోయినాడు అందరూ కలిసి కుమార్ ని ఘన సన్మానం చేశారు. ఎక్కడెక్కడ ఉన్న తోటి పూర్వ విద్యార్థులను సేకరించి అందరిని ఒకచోట కలిపి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయం అని అందరి కొనియాడారు. 35 సంవత్సరాల తర్వాత అందరూ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థుల ఆనందం సంతోషం వ్యక్తం చేశారు.

# 14 ఏళ్ల బీఆర్ఎస్ ఉద్యమ పోరాటంతో దగాపడ్డ తెలంగాణకు విముక్తి కల్పించిన జననేత కేసీఆర్

## - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్:02 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అసమానతలు, అవమానాలు, అణచివేతల నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన చారిత్రాత్మక రోజు జూన్ 2 అని పేర్కొన్నారు .అమరవీరుల త్యాగాలకు, తెలంగాణలోని సబ్బండ వర్గాల ఆత్మగౌరవ పోరాటానికి ఫలితం దక్కి,60 ఏళ్ల తెలంగాణ ప్రజల కల సాకారమైన శుభదినం ఇదేనని అన్నారు. “తెలంగాణ వచ్చుడో -- కేసీఆర్ సచ్చుడో” అనే నినాదంతో తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఉద్యమ నాయకుడు కేసీఆర్



తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చారని కొనియాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి కేసీఆర్ నాయకత్వంలో నాంది పడిందని చెప్పారు.కేసీఆర్ నేతృత్వంలో జరిగిన 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమ పోరాటం, అనంతరం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తెలంగాణ అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిందని తెలిపారు. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణలో,ప్రజల సమస్యలను లేవనెత్తడంలో, ప్రజల గొంతుకగా నిలవడంలో బీఆర్ఎస్ పార్టీ నేటికీ తన బాధ్యతను నిర్వర్తిస్తోందన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేళ ప్రజలకు మరింత సేవ చేయడానికి పునరంకితమవుదామని, కేసీఆర్ నాయకత్వంలో మరోసారి ప్రతినబూనాలని పిలుపునిచ్చారు.విద్రోహ శక్తుల నుంచి తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ వాసిపై ఉందన్నారు.కేసీఆర్ ఆలోచనా విధానం తెలంగాణ గతిని మార్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందని, ఆయన పోరాటం, పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. “తెలంగాణ అంటే కేసీఆర్..

కేసీఆర్ అంటే తెలంగాణ” అనే స్థాయికి రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దిన మహానేత కేసీఆర్ అని అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం ప్రతి కార్యకర్త మరోసారి పోరాట స్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి,సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్,ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, బాలయ్య, శ్రీనివాస్, రాజు,రాములు,కనకయ్య, బుచ్చిరెడ్డి,రాములు గౌడ్,నాంపల్లి,లింగం,ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్ కొలిచేలిమి భవాని

గజ్వేల్:02 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)



గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ కొలిచేలిమి భవాని మాజీ మంత్రి హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. హరీష్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ భవాని మాట్లాడుతూ, మాజీ మంత్రి హరీష్‌రావు నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ,రాష్ట్ర అభివృద్ధిలోనూ ఆయన పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ,ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా హరీష్‌రావు పేరు సంపాదించుకున్నారని కొనియాడారు.ఇలాంటి నాయకుడు పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు

# మల్కాజిగిరిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మల్కాజిగిరి,జూన్02 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణను అభివృద్ధి చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా రాష్ట్ర ఆవిర్భావానికి సహకారం అందించిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలభిషేకాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి ఉద్యమకారులు గుండా నిరంజన్,రాందాస్ సంతోష్, చంద్రకాంత్,కార్తిక్, శ్రీనివాస్,అరుణ్, పార్థసారధి,కుమార్,గణేశ్ తదితరులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,బి కే శ్రీనివాస్,సతీష్ కుమార్,సిరిగిరి నర్సింగ్ రావు,ఎస్ ఆర్ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్,వినోద్ యాదవ్,సత్యమూర్తి, వైనాల ప్రవీణ్,సయ్యద్ యూసుఫ్ బాయ్,పిట్టల నాగరాజు,శ్రీకాంత్ ముదిరాజ్,లక్ష్మి,బాబు సత్యనారాయణ,కుట్టి శ్రీనివాస్,రామచందర్, వెంకన్న,శ్రీరామ్ యాదవ్,సురేష్ సింగ్,కన్నెమల నాగరాజు, ప్రభా,ఆశా,సుమలత యాదవ్,గీతా గుప్తా,కనకలక్ష్మి,సిరిగిరి రాజు,సనాది శంకర్,సందీప్ గౌడ్,సయ్యద్ మబ్బు,ఫరీద్,మౌసిన్, మోహిన్,తదితరులు పాల్గొన్నారు

